VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 203 A

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

విశాలాంధ్ర

సంపుటి 15 | విజయవాడ * 25 సెప్టెంబరు 1962 * మంగళవారం | సంచిక 170

706272

ఆంధ్రప్రదేశ్ జనాభా 49 లక్షలు వృద్ధి

హైద్రాబాద్, సెప్టెంబరు 24

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత జనాభా 3 కోట్ల 59 లక్షల 83 వేల 447. అంటే గత పదేళ్ళలోపు 15.65 శాతం అనగా 49 లక్షలు వృద్ధి పెంచింది. అయితే భారతదేశ జనాభా సగటు అభివృద్ధి శాతం 21.50 కంటె ఇది తక్కువే.

"తటస్థ వైదేశిక విధానం అంటే గోడమీది పిల్లివాటం కాదు"

నైజీరియా రాజధాని లాగోస్ టెలివిజన్ గోష్ఠిలో ప్రధాని నెహ్రూ ప్రసంగం

ఆయా పరిస్థితులలో న్యాయమైన వైఖరిని అవలంబించటమేనని వివరణ

లాగోస్, సెప్టెంబరు 23

తటస్థ విధానం అంటే గోడమీది పిల్లి వాటంగా వ్యవహరించటం కాదని, ఏ రాజ్య కూటములలోను చేరక ఆ యా పరిస్థితులలో న్యాయమని తోచిన విధానాన్ని అవలంబించడమేనని ప్రధాని నెహ్రూ నేడు నైజీరియా రాజధాని లాగోస్‌లో ఒకరేడియో, టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు. ఆఫ్రికాలో నవచైతన్యం వెల్లివిరుస్తున్నదని ఆయన ప్రశంసించారు.

అంతకు ముందు లాగోస్ విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూకు నైజీరియా ప్రధాని, అధికారులు, వివిధ దేశాల రాయబారులు, ప్రజలు స్వాగతం ఇచ్చారు.

ప్రధాని నెహ్రూ లాగోస్ విమానాశ్రయంలో దిగగానే బ్రహ్మాండమైన స్వాగతం లభించింది. విమానాశ్రయంనుండి అతిథిభవనంవరకు గల 20 మైళ్ళ పొడవునా సుమారు 50 వేల మంది నైజీరియన్లు నిలబడి, నెహ్రూకు స్వాగతమిచ్చారు. ఇంతటి ప్రజాసమూహం రెండేండ్లక్రితం నైజీరియా స్వాతంత్ర్యం పొందినప్పుడు మాత్రమే ప్రదర్శనలలు చేసిందని అభిజ్ఞవర్గాలంటున్నారు.

నవఆఫ్రికాలో చైతన్యం వెల్లివిరిస్తున్నదని ఆయన ప్రశంసించారు. తటస్థదేశాలు మూడవరాజ్యకూటమిగా తయారైనవని విమర్శించబడుతున్నాయని చేసిన వ్యాఖ్యను ఆయన నిరాకరించారు. తటస్థదేశాలు మూడవ కూటమిగా ఎర్పడ్డాయనడం వాస్తవం కాదన్నారు. సైనిక ప్రయోజనాలనిమిత్తం దేశాలు ఏకమైతే కూటమి అవుతుందన్నారు. తటస్థ దేశాలవంటి అభిప్రాయ కూటములవలన ప్రమాదం లేదని ఆయన అన్నారు.

ప్రపంచ వ్యవహారాలలో ఆఫ్రికా ఇతోధిక పాత్రను వహిస్తుందనే విశ్వాసం తనకున్నదని అంటూ శ్రీ నెహ్రూ గోష్ఠిని ముగించారు.

అంతకుముందు ఉత్తర నైజీరియాలోని కానోనుంచి లాగోస్ విమానాశ్రయంలో దిగిన శ్రీ నెహ్రూకు నైజీరియా ప్రధాని, రాజు, కామన్వెల్త్ దేశాల రాయబారులు, మంత్రులు, శాసనసభ్యులు స్వాగతం ఇచ్చారు. నైజీరియాలో నివాసముంటున్న 600 మంది భారతీయులు కూడా విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ నెహ్రూ వెంట శ్రీమతి ఇందిరాగాంధీ కూడ ఉన్నారు.

నైజీరియా ప్రధాని అబూబకర్ తఫావాబలేవా స్వాగతోపన్యాసానికి శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఆఫ్రికా మేల్కొంటున్నందుకు, తనకు ఆనందంగా ఉందన్నారు.

నైజీరియాకు సాయం

నైజీరియా అభివృద్ధి కృషికి భారతదేశం పూర్తిగా సహకరిస్తుందని ఆయన హామీ యిచ్చారు.

ఆఫ్రికాలో అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని అభ్యుదయాన్ని సాధించడం ఆఫ్రికా నవచైతన్యానికి తార్కాణమని ఆయన అన్నారు. తనకు లభించిన స్నేహస్వాగతానికి నైజీరియా ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞత తెలియజేశారు.

విమానాశ్రయంనుంచి శ్రీ నెహ్రూ నైజీరియా ప్రధానిచెంట రాగా తన విడిది అయిన "లాగోస్ హౌస్"కు వెళ్ళారు. దారిపొడుగునా నిలిచివున్న వేలాది నైజీరియనులు హర్షధ్వానాలు చేశారు.

సాయంత్రం నైజీరియా గవర్నరు జనరల్ డా॥ అజికీవే తన గౌరవార్థం చేసిన విందుకు ప్రధాని నెహ్రూ హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు, తెగల నాయకులు, దౌత్యప్రతినిధులు విందులో పాల్గొన్నారు. నైజీరియాలోని ఘనా హైకమిషనర్ విందుకు రాలేదు. ఇటీవల ఘనా, నైజీరియా సంబంధాలు చెడిపి ఉండడమే ఇందుకు కారణమని అనుకుంటున్నారు.

శ్రీ నెహ్రూరాకను పురస్కరించుకొని నైజీరియా పత్రికలు భారతదేశానికి, నెహ్రూకు ప్రత్యేక వ్యాసాలు ప్రకటించాయి. అంతర్జాతీయ శాంతి పరిరక్షణలో శ్రీ నెహ్రూ పాత్రను ప్రశంసించాయి.

శ్రీ నెహ్రూకు స్వాగత సందేశాలు పంపినవారిలో నైజీరియా పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు ఒబాఫెమి ఆవోలావో కూడ ఉన్నారు. మూడు నెలల మాసాలు పెరోలు మీద విడుదలైన ఆవోలోవోను నిన్న నే గృహనిర్బంధంలో పెట్టారు. పార్లమెంటు సమావేశానికి హాజరై స్వయంగా శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పే అవకాశం లేనందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు. శ్రీ నెహ్రూ ఈ దేశానికి రావడం చాలా సంతోషకరమయిన విషయమని అన్నారు.

నైజీరియా ప్రధాని అబూబకర్ తఫావాబలేవా ఆహ్వానంపై శ్రీ నెహ్రూ నేడు 50 నిమిషాలుపాటు యిష్టాగోష్ఠి సమావేశం జరిపారు.

నైజీరియాకు భారత సాంకేతిక సహాయం, నైజీరియాకు వైమానిక విభాగాన్ని ఏర్పరచడం, ఉమ్మడి మార్కెట్ మున్నగు విషయాలను వారు చర్చించగలరని తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ ఘనా పర్యటన వాయిదా

లాగోస్, సెప్టెంబరు 23

ఘనాలో ఏర్పడ్డ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఘనా ప్రభుత్వ కోర్కెపై ప్రధానమంత్రి నెహ్రూ తన ఆఫ్రికా సందర్శనను వాయిదా వేసుకున్నారని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది. ప్రధాని నెహ్రూ ఘనా ప్రభుత్వ లేఖకు సమాధాన మిస్తూ, భవిష్యత్‌లో సరోపారి వీలుమాను కొని ఘనా సందర్శించగలనన్న ఆశాభావం వెలిబుచ్చారు.

తఫావా బలేవాతో శ్రీ నెహ్రూ నేడు 50 నిమిషాలుపాటు యిష్టాగోష్ఠి సమావేశం జరిపారు.

కార్మికమంత్రి వద్దకు ప్రెస్ కార్మికుల ఊరేగింపు: తమ కోర్కెలపై విజ్ఞప్తిపత్రంసమర్పణ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాదు, సెప్టెంబరు 22

హైద్రాబాదులోని ప్రభుత్వ ముద్రణాలయం కార్మికులు నేడు సెక్రటేరియట్ భవనానికి ఊరేగింపుగా వెళ్ళి తమ కోర్కెలను తెలియజేసే విజ్ఞప్తి పత్రాన్ని కార్మిక మంత్రికి సమర్పించారు. ఊరేగింపుకు డా. రాజ బహద్దూర్ గౌడ్, శ్రీ కె. యల్. నరేంద్ర, శ్రీ టి. సర్వనారాయణ తదితర ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ ముఖ్యులు నాయకత్వం వహించారు.

ప్రభుత్వ ముద్రణాలయ భవనాన్ని అమీర్‌పేటలో నిర్మించే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని విజ్ఞప్తి పత్రంలో వివరించారు. పై కార్మికుల్లో అత్యధిక సంఖ్యాకులు నివసిస్తున్న పాతనగరంలోనే ఈ భవనం నిర్మించాలని కోరారు. వేతనాలు మొదలగు సమస్యలపైకూడ కార్మికులకోర్కెలను విజ్ఞప్తి పత్రంలో వివరించారు.

గాజు ఫ్యాక్టరీలో కాబ్సులపై విచారణ జరపాలి

ఇటీవల కోహినూర్ గాజు ఫ్యాక్టరీ కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పులపై బహిరంగ విచారణ జరపాలనికూడా విజ్ఞప్తి పత్రంలో కోరారు.

చార్‌మినార్ సిగరెట్ ఫ్యాక్టరీలో క్రమశిక్షణా నిబంధనావళికి విరుద్ధంగా జరుగుతున్న సంఘటనలపై కూడా విచారణ జరగాలని కోరారు.

కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలోని విషయాలను పారిశ్రామిక మంత్రితో చర్చిస్తానని వాగ్దానం చేశారు.

అందులో ఏముందో?



రష్యాలో యుద్ధతంత్రంపై ఒకగ్రంథం రచించబడ్డదా.

భారత సైనికుల కాల్పుల వివరాలు

నవచైనా వార్తాసంస్థ ప్రకటన

పారిస్, సెప్టెంబరు 23

సెప్టెంబరు 21,22 తేదీలలో చైనా సరిహద్దు దళాలపై భారత సరిహద్దు సైనికులు 5 సార్లు కాల్పులు సాగించారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

టే-జాంగ్ వంతెనకు పశ్చిమంగా ఈ కాల్పులు జరిగాయి. భారత సైనికులు మొత్తం 200 రైఫిళ్ళు గుళ్ళను, 5 భరంగి గుళ్ళను పేల్చారు. 11 చేతబాంబులను విసిరారు.

ఈ కాల్పుల్లో ఒక చైనా సైనికుడు గాయపడ్డాడని, అత్మరక్షణార్థం చైనా రక్షణ సైనికులు ఎదురు కాల్పులు సాగించవలసివచ్చిందని నవ చైనా వార్తా సంస్థ తెలియజేసింది.

బస్సు చార్జీల హెచ్చింపుకు నిరసన

మదురై సెప్టెంబరు 23

బస్సు చార్జీల హెచ్చింపును నిరసిస్తూ పార్లమెంటు మాజీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. టి. కె. తంగమణి నాయకత్వాన వెయ్యిమందికి పైగా కార్మికులు నేడిక్కడ మునిసిపల్ బస్సు స్టాండు ఎదుట ప్రదర్శన జరిపారు.

హెచ్చించిన బస్సు చార్జీలను రద్దుపరచాలని, బస్సురవాణాను జాతీయం చేయాలని నినాదాలు ఇచ్చారు.

తర్వాత వారు మహమ్మదీయ పాఠశాల వద్ద బహిరంగసభ జరిపారు.

పద్మశ్రీ స్థానం షష్టిపూర్త్యుత్సవం

హైద్రాబాద్ సభలో ప్రముఖుల జేజేలు

హైద్రాబాద్, సెప్టెంబరు 29

సుప్రసిద్ధ ఆంధ్రరంగస్థల నటుడు పద్మశ్రీ స్థానం నరసింహారావు షష్టిపూర్త్యుత్సవం నిన్నసాయంకాలం యిక్కడ రవీంద్రభారతిలో వైభవోపేతంగా జరిగింది.

స్థానంవారికి సన్మానపత్రమూ, దుశ్శాలువలూ సమర్పించారు. శ్రీ మల్లాది వెంకటకృష్ణశర్మ రచించిన 'వసంతసేన', శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ రచించిన 'శ్రీశోపాసి' నాటకాలు రెండు స్థానంవారికి కృతి ఇవ్వబడ్డాయి.

అంతకుముందు స్థానంవారిని ఏనుగుపై కూర్చోబెట్టి ఊరేగించారు.

ఉత్సవానికి ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షతవహించారు.

ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఉత్సవాన్ని ప్రారంభించారు.

సభాధ్యక్షులు ఉపన్యసిస్తూ, భారతీయ నాటకరంగంలో స్థానంవారు అత్యుత్కృష్ట శ్రేణికి చెందిన నటుడని ప్రశంసించారు. నాటకరంగంలో "పద్మశ్రీ" బిరుదు అందుకొన్న మొదటి కళాకారుడు స్థానంవారేనని చెప్పారు. పద్యాలు, పాటలు పుండే నాటకాల కాలం పోయిందని, నేడు పూర్తిగా వచనం కిలిగి, పద్యాలూ, పాటలూ పూర్తిగా లేని నాటకాల వేపు మొగ్గు మారుతున్నారని తెలియజేశారు. నాటకంలో వచనమూ, పద్యమూ, పాటా సమకూరుతూ ఉండేట్లు మారాలని కోరారు.

తర్వాత శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఉపన్యసిస్తూ, నాటకం ఆత్మానందానికి, ఆత్మవికాసానికి తోడ్పడేదిగా ఉండాలన్నారు. ఆంధ్రులు తమకు సేవచేసిన కళాకారులను, రచయితలను ఇటీవలి కాలంలో గౌరవిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మూడు రోజులక్రితమే గురజాడ శత జయంత్యుత్సవాలు ప్రారంభమైనాయని, నేడు మరో ఉద్దండ కళాకారుని సన్మానిస్తున్నారని చెప్పారు. ఇది స్థానంవారికే కాకుండా, నాటకరంగానికే శుభదినమన్నారు.

స్థానంవారు వినోదంకోసం ప్రవేశించిన నాటకరంగం, ఆయనకు ఒక వృత్తిగామారి, ఇప్పుడు జీవితాశయమైందని చెప్పారు. స్థానంవారు వయస్సుతో నిమిత్తం లేకుండా ఎల్లప్పుడూ నాటకరంగంపై యువకుడుగానే అగుపిస్తారన్నారు.

విమ్కుట అడ్వొకేట్ జనరల్ శ్రీ మన్నారి నరసరాజు ప్రసంగిస్తూ, తెలుగు తెలిసిన వారికే కాకుండా తెలియనివారు సైతం స్థానంవారి ప్రదర్శనలను చూచి ఆనందించేవారని చెప్పారు.

శ్రీ గిడుగు సీతాపతి ఉపన్యసిస్తూ, స్థానంవారు శ్రీనివాసంపూర్ణంగా అవగాహన చేసుకొన్నారని, చివరికి శ్రీలుకూడ ఆయనకుండే నేర్పుకోసం పలసి ఉండని చెప్పారు. కర్తిశేషులు బళ్ళారి రాఘవాచారి పురుషపాత్ర ధారణలో సాటిలేని మేటి అయితే, స్థానంవారు స్త్రీపాత్ర ధారణలో వారితో సమానులుగా తేలియజేశారు.

విమ్కుట డాక్టరు దివాకర్ల వెంకటావధాని మాట్లాడుతూ, యశోదవంటి క్లిష్టమైన పాత్రను స్థానంవారు ఏవిధంగా నిర్వహించారో వివరించారు.

తర్వాత శ్రీ తాపీ ధర్మారావు ప్రసంగిస్తూ, స్త్రీ పాత్ర ధారణలో స్థానంవారికి ఎవరూ సాటిరారని చెప్పారు. భాగవతుల బుచ్చిగాడు అనునతనికి మాత్రమే బహుశా ఇంతగొప్పపేరు ఉన్నట్లు తెలియజేశారు. స్థానంవారు రంగస్థలంపై ఉన్నప్పుడు స్త్రీలు కూడా గుప్తపట్టి లేపోయారంటే ఆశ్చర్యపడనక్కరలేదన్నారు.

శ్రీ మాధవరామశర్మ, శ్రీ దాశరథి, తదితరులు కూడ స్థానంవారిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ బి. రామకృష్ణరాజు మాట్లాడుతూ, స్థానంవారు నాటకరంగానికిలవ జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు.

(మిగతా 2వ పేజీలో)

1961-62లో జాతీయ ఆదాయం తగ్గుదల

1960-61 లెక్కలతో పోల్చుతూ రిజర్వుబ్యాంకు రిపోర్టు వెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 24

1960-61 లో జాతీయాదాయం పెరుగుదల 7.1 శాతం వుండగా జూన్ 30 తో అంతమైన ఈ సంవత్సరంలో అది 3.4 శాతం మాత్రమే వున్నదని రిజర్వుబ్యాంకు కేంద్ర డైరెక్టర్ల బోర్డు '61-62 వార్షిక రిపోర్టులో వెల్లడించింది.

1961-62 సంవత్సరానికి సంబంధించిన ఈ రిపోర్టు నేడు పత్రికలకు విడుదల చేయబడింది.

1961-62 సంవత్సరంలో ప్రత్యేక కారణాలవల్ల ఆర్థికాభివృద్ధి మందగించి సాగిందని, ప్రకృతి వైపరీత్యంవల్ల వ్యవసాయం దెబ్బతిన్నదని, తత్ఫలితంగా ఈ సంవత్సరంలో ఉత్పత్తి రేటు పడిపోయిందని ఈ రిపోర్టులో తెలియజేయబడింది.

వ్యవసాయోత్పత్తి విషయం ప్రస్తావించి, ఈ సంవత్సరంలో అది 1.6 శాతం పెరుగుదల చూపుతుందని మొదట అంచనా వేయబడిందని, అయితే, ఈ పెరుగుదలను 1960-61 లో వున్న 8.1 శాతం పెరుగుదలతో జోడించి చూడాలని ఈ రిపోర్టులో చెప్పారు.

1961-62 లో వ్యవసాయోత్పత్తి తక్కువగా ఉన్నా, అంతకు క్రితం సంవత్సరాలలో ఎరువుల వాడకం, విస్తారంగా నీటిపారుదల సౌకర్యాల ఏర్పాట్లు, ఉత్పత్తి పెంపుదలకు తేలికగా అప్పుల మంజూరు వగైరా సౌకర్యాలవల్ల ఆ కాలంలో ఉత్పత్తి బాగా పెరిగిందని, అందువల్ల మూడవ ప్రణాళికలో నిర్ణయించబడిన అంచనాల మేరకు ఉత్పత్తిలక్ష్యాలు సాధించబడాలంటేఇంకా ఎక్కువ కృషి చేయాల్సి వుంటుందని చెప్పారు.

వ్యవసాయరంగంలో రాష్ట్రాల కృషి అతిముఖ్యమైనదేకాక తీవ్రమైనదికూడా రాష్ట్ర ప్రభుత్వాలు సాహసోపేతంగానూ, నిర్మాణయుతంగానూ వుండే చర్యలు తీసుకోనిపోయినట్లయితే, వ్యవసాయోత్పత్తి సమస్య పరిష్కారం కాదు. ఈ సమస్యనుపరిష్కరించడంలో వైఫల్యంపొందినట్లయితే, మిగతా ప్రణాళిక అంశాలపై ఇదితప్పనిసరిగా దెబ్బ తీస్తుందని ఈరిపోర్టులో స్పష్టంచేశారు.

1961-62లో పారిశ్రామిక ఉత్పత్తి కూడా కుంటుపడిందని ఈ రిపోర్టులో వెల్లడించారు. ముడిసరుకుల కొరత, విద్యుచ్ఛక్తి, రవాణాల ఇబ్బందులు ఇందుకు కారణంగా చేర్కొన్నారు. ముడి పదార్థాల అభివృద్ధికి పట్టుదలతో కృషి జరగాల్సి వున్నదని, దేశంలో పరిశ్రమల కవసరమైన ఉపకరణాలు తయారుచేసుకొని దిగుమతులపైఆధారపడటంతగ్గించుకోవాలని ఈరిపోర్టులో సూచించారు.

1961-62లో తోకు ధరల సూచీ 1 శాతం పెరుగుదలను కనబరచిందనీ, అంచేత ధరలను స్థిరీకరించవలసిన అవసరం యింకా వున్నదనీ ఈ రిపోర్టులో సూచించారు.

మూడో ప్రణాళికలో మిగతా సంవత్సరాలలో లోటు బడ్జెటు విధానానికి ఈ రిపోర్టులో వ్యతిరేకత ప్రకటించారు.

ఎగుమతులకు అధికతర ప్రాధాన్యత నివ్వాలని ఇందులో సూచించారు.

కార్మికమంత్రి వద్దకు ప్రెస్ కార్మికుల ఊరేగింపు: తమ కోర్కెలపై విజ్ఞప్తిపత్రంసమర్పణ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాదు, సెప్టెంబరు 22

హైద్రాబాదులోని ప్రభుత్వ ముద్రణాలయం కార్మికులు నేడు సెక్రటేరియట్ భవనానికి ఊరేగింపుగా వెళ్ళి తమ కోర్కెలను తెలియజేసే విజ్ఞప్తి పత్రాన్ని కార్మిక మంత్రికి సమర్పించారు. ఊరేగింపుకు డా. రాజ బహద్దూర్ గౌడ్, శ్రీ కె. యల్. నరేంద్ర, శ్రీ టి. సర్వనారాయణ తదితర ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ ముఖ్యులు నాయకత్వం వహించారు.

ప్రభుత్వ ముద్రణాలయ భవనాన్ని అమీర్‌పేటలో నిర్మించే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని విజ్ఞప్తి పత్రంలో వివరించారు. పై కార్మికుల్లో అత్యధిక సంఖ్యాకులు నివసిస్తున్న పాతనగరంలోనే ఈ భవనం నిర్మించాలని కోరారు. వేతనాలు మొదలగు సమస్యలపైకూడ కార్మికులకోర్కెలను విజ్ఞప్తి పత్రంలో వివరించారు.

గాజు ఫ్యాక్టరీలో కాబ్సులపై విచారణ జరపాలి

ఇటీవల కోహినూర్ గాజు ఫ్యాక్టరీ కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పులపై బహిరంగ విచారణ జరపాలనికూడా విజ్ఞప్తి పత్రంలో కోరారు.

చార్‌మినార్ సిగరెట్ ఫ్యాక్టరీలో క్రమశిక్షణా నిబంధనావళికి విరుద్ధంగా జరుగుతున్న సంఘటనలపై కూడా విచారణ జరగాలని కోరారు.

కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలోని విషయాలను పారిశ్రామిక మంత్రితో చర్చిస్తానని వాగ్దానం చేశారు.

'సోషలిజం స్థాపనకు నేటి విద్యా విధానం ఏమాత్రం తోడ్పడదు'

శ్రీ నారీ కంట్రాక్టర్ వెల్లూరి ఆస్పత్రి నుండి విడుదల

మద్రాసు, సెప్టెంబరు 23

ఈ నెల 11 వ తేదీన వెల్లూరులో మూడవసారి పుర్రె ఆపరేషన్ చేయించుకున్న భారత క్రికెట్ జట్టు నాయకుడు శ్రీ నారీ కంట్రాక్టర్ రేపు ఆస్పత్రి నుండి విడుదల కానున్నారు. మద్రాసు క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ రామన్ నేటి ఉదయం వెల్లూరు ఆస్పత్రికి వెళ్ళి శ్రీ కంట్రాక్టర్‌ను పరామర్శించి వచ్చారు. తరువాత ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ కంట్రాక్టర్ ఆరోగ్యంగానే కన్పిస్తున్నారని చెప్పారు. శ్రీ కంట్రాక్టర్ రేపు ఉదయం మద్రాసు వచ్చి, సాయంత్రం విమానంలో బొంబాయి వెళతారు.

కోయంబత్తూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభ 21, 22 తేదీల్లో కోయంబత్తూరులో జరిగింది.

నాగపూర్ విద్యార్థుల సభలో శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రసంగం

నాగపూరు, సెప్టెంబరు 21

ప్రణాళికాబద్ధ పురోగతికి, సోషలిజం స్థాపనకు నేటి విద్యా విధానం ఏ మాత్రమూ తోడ్పడదని ఆంధ్రప్రదేశ్ శాసన సభ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ఇటీవల నాగపూర్ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన జరిగినస సభలో చెప్పారు.

ఈ నెల 18 వ తేదీన జరిగిన ఈ సభకు శ్రీ ఎల్. కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ టి. నాగేశ్వరరావుగారు స్వాగత వచనాలు తెలిపి ప్రధాన అతిథిని సభ్యులకు పరిచయం చేశారు. దాదాపు మూడు వందల మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల సభకు హాజరైనారు.

శ్రీ నాగిరెడ్డిగారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"దేశ భవిష్యత్తు విద్యార్థులపైన ఆధారపడి వున్నది. ఇంజనీరింగు మెడిసిన్, టెక్నాలజీ, సైన్సు, ఆర్ట్సు వగైరా ఏ రంగంలో ఉన్న విద్యార్థులైనాసరే దేశ భవిష్యత్తుకు, పురోగతికి వారే కారకులు. అందుచేతనే రాజకీయాలు పైకం విద్యార్థులకు అతీతమైనవి కారాదు.

ప్రస్తుత విద్యాపద్ధతి పూర్తంగా నాన్నీమీ మారలేదు. ప్రస్తుత ప్రణాళికాబద్ధ పురోగతికి, సోషలిజం స్థాపనకు ఈ విద్యావిధానం ఏమాత్రం తోడ్పడదు.

నేనూ అర్థశాస్త్ర విద్యార్థినే కాని, ఆ నాడు నేను చదువుకున్న ఎం. ఏ. చదువంతా-అ పెంగ్లీలో మొట్టమొదట ప్రవేశించినపుడు బడ్జెట్‌ను అర్థం చేసుకోనటానికి కూడా ఉపయోగపడలేదు. కళాశాలలలో బోధనకూ, జీవితరంగంలో ప్రయోగానికి పొంతనలేదు.

ఉదాహరణకు, విదేశ ద్రవ్యమారకస్థితి ఎందుకు వచ్చిందో మనలో చాలా మందికి తెలియదు. యం యే లో సిద్ధాంతంతో సమమత మవటం తప్పదానిని ఆచరణలో ప్రయోగించి, ఆలోచించడంలేదు. చరిత్రగతిని పరిశీలిస్తే, సామ్రాజ్యవాద దేశాలతో జరిపిన వాణిజ్యమంతా ఎగుమతిదిగుమతిగానే ఉన్నది. వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సామ్రాజ్యదేశాల నుండి దిగుమతులు ఎక్కువ. ఈ అభివృద్ధి చెందుతున్న దేశాలనుండి సామ్రాజ్యవాద దేశాలకు ఎగుమతులు ఎప్పుడూ తక్కువే. అందుచేతనే ఏటేటా ఈ అసమాన వాణిజ్యం అభివృద్ధి చెందుతున్న దేశాలను సామ్రాజ్యవాద దేశాల గుప్పిటిలోనికి త్రోసివేస్తున్నది. సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడిదారులకు లాభాలపై దృష్టి అందుచే ఈపన్నాగాలు భారతదేశంలోనే విదేశీ గుత్తపెట్టుబడి సంస్థలు చేస్తున్న కార్యకలాపాలు, మన ఆర్థిక రంగంపైన వాటిపట్టు అత్యంతప్రమాదకరమైనది. కంటికగుపించని ఈదర్యలు తప్పనిసరిగా మన భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. ఉదాహరణకు విశాఖపట్నంలో స్థాపించిన కాల్ టెక్స్ వంటి కర్మాగారం. రెండు సంవత్సరాలలోనే తన పెట్టుబడికి రెండింతలు ఎగుమతులు చేసింది. లాభాలు భారతదేశంలో ఉపయోగ

(మిగతా 6 వ పేజీలో)

పెకింగ్‌లో శ్రీమతి సోకర్నోకు స్వాగతం

పెకింగ్, సెప్టెంబరు 23

ఇండోనేషియా రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో భార్య శ్రీమతి హర్తినీ సోకర్నో నేడిక్కడికి వచ్చిన సందర్భంలో ఆమెకు ఘన స్వాగతం లభించింది.

చైనా అధ్యక్షుడు లీ-షావ్‌చీ (స్థానికత-ఎన్‌హై), విదేశాంగ మంత్రి చెన్ - యీలతో ఏర్పడ్డ ఆహ్వాన సంఘం ఆమెకు విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు.

రష్యాలో భారతీయ లోహ శాస్త్రజ్ఞులకు శిక్షణ

ఆల్మా-ఆటా, సెప్టెంబరు 24

భారతీయ లోహ శాస్త్రజ్ఞుల జట్టొకటి కజకిస్తాన్ రాజధానికి చేరుకొన్నది. ఇంజనీరు మహేశ్ చంద్ర టాండన్ భారీ యింజనీరింగు యంత్రాగారం డిజైనింగ్ అండ్ డ్రాయింగ్ మిస్సులో పదునెనిమిది మాసాలపాటు శిక్షణ పొందుతారు. రాంచీవద్ద సోవియట్ సహాయంతో ఉక్కు, అల్యూమినియం, రాగితీగను ఉత్పత్తి చేసే యంత్రాగారం ఒకటి నిర్మింపబడుతున్నది. మరి ఆయనుగు భారతీయ ప్రవీణులు కూడా శిక్షణపొందబోతున్నారు.

ఫ్రెంచి సెనేట్‌లో మూడవవంతు స్థానాలకు జరిగిన ఎన్నికలలో పార్టీ బలాబలాలలో మార్పు లేదని పారిస్ వార్త.

చీఫ్‌విప్ - డిప్యూటీ విప్‌ల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

పార్లమెంటరీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించిన విషయాలు చర్చించేందుకు అక్టోబర్ 24 న రాష్ట్ర శాసన సభల, పార్లమెంటులోని చీఫ్‌విప్‌ల, డిప్యూటీ చీఫ్‌విప్‌ల సభ జరుగనున్నది. ఈ సభకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా అధ్యక్షత వహించనున్నారు. సభకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చావన్ ప్రారంభిస్తారు.

విశాలాంధ్ర

అతకని మాటలు

గతవారం మనదేశ ప్రముఖులిద్దరు కమ్యూనిజాన్ని గురించి ప్రస్తావించారు. పారిస్‌లో నున్న పండిత నెహ్రూ నుండి, కలియగంజి మకాంలో వున్న వినోబాజీ నుండి ఆ ప్రస్తావనలు వచ్చాయి.

"పెట్టుబడిదారీ విధానం అన్ని విధాలా ముఖాన్ని మార్చుకున్నదని ప్రతివారికీతెలుసు. ఆ మార్పు నిరంతరం కొనసాగుతూంది. కమ్యూనిజం కొత్త దిక్కుగా అభివృద్ధి అవుతోంది. కనుక ఒక విధంగా చూస్తే, యీ రెంటికీ మధ్యగల గండి తగ్గుతున్నదని చెప్పవచ్చు". ఇవీ పండిత నెహ్రూ మాటలు.

ఈ రెండు విధానాలూ దగ్గరకు చేరుతున్నట్లు పండిత నెహ్రూ గమనించిన మార్పు లేమిటో మనకు తెలియవు. వెనకొకసారి యీ విధంగానే వ్యాఖ్యానిస్తూ చెప్పినవే ఆ మార్పులైతే, అవి పారిశ్రామికాభివృద్ధికీ, ప్రభుత్వరంగానికీ సంబంధించినవి.

పరిశ్రమలూ, ఉత్పత్తి శక్తి అభివృద్ధి అయినంత మాత్రాన ఏ దేశమూ కమ్యూనిజం వైపు పురోగమించిందని చెప్పజాలం. దానికి యాజమాన్యం ఎవరిది? ఆ ఫలితాన్ని ఎవరు అనుభవిస్తున్నారు అన్నదే ఏ వ్యవస్థకైనా గీటురాయి. కొదిమంది గుత్తపెట్టుబడిదారుల చేతుల్లో పరిశ్రమలూ వనరులూ వుంటే అది పెట్టుబడిదారీ విధానమే. ప్రభుత్వం ఆ విధానాన్ని పోషిస్తూ కొన్ని పరిశ్రమలను జాతీయం చేసినంత మాత్రానే వ్యవస్థ మారదు.

అలాగాక పరిశ్రమలూ, వనరులూ ప్రజల యాజమాన్యానవుండి, ఫలితాలు ప్రజలకు పంపకం అవుతున్నట్లయితే అది సోషలిస్టు వ్యవస్థకు పునాది అవుతుంది. కమ్యూనిజానికి పురోగమన మార్గమవుతుంది. ఆ వ్యవస్థను కాపాడేది కమ్యూనిస్టు ప్రభుత్వ మవుతుంది.

వీటి రెండింటికి పండిత నెహ్రూ ఎక్కడ ముడిపెడుతున్నారో దురూహ్యం.

పెట్టుబడిదారీ విధానం వివిధ దశల్లోనూ మారకపోలేదు. కాని ఆ మార్పు జరిగింది సోషలిజం దిక్కుగా గాదు. పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదమైంది. అది ముదిరి ఫాసిజం రూపం కూడా ధరించింది. ఆ రూపం దెబ్బతిన్నా, ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ దేశాల్లో సంపద కేంద్రీకరణే అతిగా జరుగుతోంది. పెట్టుబడిదారీదేశాల్లో అగ్రగామి అమెరికా. కాని ఆదేశంలో బూర్జువా ప్రజాస్వామ్యమన్నదికూడానానాటకుదించుకుపోయి, గుత్తవ్యాపారులకు లాభదాయకమైందే ఉత్పత్తి జరగడం, అందు కనుగుణంగానే పత్రికలూ, రేడియో మొదలైన ప్రచార సాధనాలన్నీ ఉపయోగించబడటం జరుగుతోందని ఈ మధ్యనే ప్రముఖులు కొందరు వ్యాఖ్యానాలు చేశారు. 13 కుటుంబాల చేతుల్లో దాదాపు ప్రజలు ఉపయోగించే అన్ని అవసరవస్తువుల ఉత్పత్తి కేంద్రీకృతమై వున్నట్లు విన్నాం. ప్రభుత్వ వశమైయున్న పరిశ్రమలు కూడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకే ప్రయోగించబడుతున్నాయి.

రెండో వైపు కమ్యూనిజం దిక్కు మారిందని శ్రీ నెహ్రూ చెబుతున్నారు. ఏ కమ్యూనిస్టు దేశంలోనూ వ్యవస్థ పెట్టుబడిదారీ విధానం వైపు మారలేదు అనుభవంద్వారానూ అవసరం ద్వారానూ పద్ధతులు కొన్ని మారినాయి. కాని ఆమార్పులన్నీకమ్యూనిజం వైపు మార్గాన్ని సుగమం చేయడానికి ఉపకరించేవే గాని, పెటుబడిదారీ విధానం దగ్గరకు చేరేవి గావు సోషలిజాన్ని జయప్రదంగా అమలు జరిపి ఐరవై సంవత్సరాల్లో పూర్తిగా కమ్యూనిజాన్నే అమలుజరపగల శక్తిని సోవియట్ యూనియన్ సాధించడానికి పూనుకోవడమే ఇందుకు మహత్తరమైన ఉదాహరణ.

నానాట ప్రపంచంలో క్షీణించి అవసానదశను చేరుకుంటున్నది పెట్టుబడిదారీ విధానం. దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలకూ, ప్రపంచానికీ ఉజ్వలభవిష్యత్తును చూపుతున్నది కమ్యూనిజం. ఈ రెండింటికీ మధ్య గండీ పూడుతోందని చెప్పడమే వింత వ్యాఖ్యానం.

పండిత నెహ్రూకు సోషలిజం అన్న పదంపై మోజు వుండవచ్చు. దానికి ప్రపంచంలో గల ప్రభావం వల్ల ఆయనకు ఆ విధమైన ఆపేక్ష కలిగివుండవచ్చు. కాని, శాస్త్రీయ సోషలిజం దృక్పథం మాత్రం ఆయనకు లేదని ఆయన వ్యాఖ్యానమే విదితం చేస్తోంది. సోషలిస్టు సమానా సమాజం అసడమేగాని దానికి మనదేశంలో ఇంతవరకు నిర్వచనంజరగలేదు. సోషలిజం పేరుచెప్పి, పెట్టుబడిదారీవిధానాన్ని నెహ్రూ ప్రభుత్వం పోషిస్తోంది. బహుశా యీ సమన్వయానికి ప్రతిబింబంగానే పండిత నెహ్రూ పెట్టుబడిదారీ విధానమూ కమ్యూనిజమూ దగ్గరకు వస్తున్నాయనడమూ జరుగుతోంది.

కాని ఇవి అతకని మాటలు.

ఆచార్యావినోబాజీ కమ్యూనిస్టు సూత్రాలపై తమకుగల గౌరవాన్ని వెల్లడించారు. త్రికరణ శుద్ధిగా ప్రజల మేలుకోరే వారెవరైనా ఏనాటికైనా అంగీకరించవలసిన సత్యమే అది. సిద్ధాంతం వేరైనా కమ్యూనిజాన్ని గురించి సుముఖంగా మాట్లాడటం వినోబాజీ సౌజన్యానికి నిదర్శనం. కాని అదే సందర్భంలో వారు మరొక మాట వదిలారు. "ప్రపంచాన్ని రెండుగా విభజించడమే కమ్యూనిజానికిగల లోపం," అని వారన్నట్లువార్త. ఈ వ్యాఖ్య వాస్తవానికి విరుద్ధమైనది. అందుకే చరిత్రకు అతకనిది కూడాను.

మొదటి ప్రపంచ యుద్ధకాలానికి కమ్యూనిజం ఏ దేశంలోనూ అధికారంలో లేదు. ప్రపంచాన్ని తమలో తాము తోడు దొంగలుగా పంచుకోవడం కుదరక సామ్రాజ్యవాదులు యుద్ధాన్ని తెచ్చిపెట్టారు. ప్రపంచాన్ని రెండు పక్షాలుగా విభజించి మారణహోమాన్ని కొనసాగించారు కనుక ఆవిభజనతోకమ్యూనిజానికి ఏ నిమిత్తమూ లేదు

రెండవ ప్రపంచ యుద్ధాన్ని సామ్రాజ్యవాదులేప్రారంభించారు అప్పటికిఅధికారంలోవున్న కమ్యూనిస్టు ప్రభుత్వం ఫాసిజాన్ని నిర్మూలించి, సామ్రాజ్యవాదుల మధ్య పాచికలుగా దేశాలు పంపిణీ గావడం గాక స్వాతంత్ర్యాలు పొందేవిధంగా వాటిని ఏకం చేయాలని శాయశక్తులా కృషి చేసింది.

మొదట ఏర్పడిన కమ్యూనిస్టు రష్యాను చాలాకాలం గుర్తించడానికే సామ్రాజ్యవాదులు నిరాకరించారు. పదునాలుగు సంవత్సరాలనాడు ఏర్పడిన నవచైనా నేటికీ ఐక్య రాజ్య సమితిలో చేరకుండా సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు. ఐరాస అన్నది అవిధంగా ఏకైక ప్రపంచ సంస్థగా రాణించకుండా ఆటంకాలు కల్పిస్తున్నవారు సామ్రాజ్యవాదులు. యుద్ధకూటాలు పెట్టినవాళ్ళు వాళ్ళే. అయితే ఆటూ, లేకుంటే ఇటూ అని కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలపై వాళ్ళు ఒత్తిడి చేస్తూంటే ఆ వైఖరిని ఖండించి తటస్థవిధానమనుసరించిన దేశాలకు అండగా నిలిచినవి కమ్యూనిస్టు దేశాలు.

కనుక, ప్రపంచాన్ని కమ్యూనిజం ఏ పరిస్థితుల్లోనూ విభజించిందనేందుకు ఆస్కారం లేదు. కాగా, వర్గ విభజన వినోబాజీ దృష్టిలో వుంటే దానికి సృష్టికర్త కమ్యూనిజం గాదు దోపిడీ శక్తులే యీ వర్గాలకు సృష్టికర్త. ఉన్న వాస్తవాన్ని గుర్తించి, పరిష్కారమార్గం చూపి నిజమైన వర్గ రహిత సమాజాన్ని ఏర్పరచడమే కమ్యూనిజం ఆశయం.

కలిలేని సోషలిజాన్నీ, వర్గ విభజనలేని సమాజాన్నీ, ఐక్య ప్రపంచాన్ని కోరుకుంటున్నదే కమ్యూనిజం కాగా, పండిత నెహ్రూ చెప్పిన వ్యాఖ్యానంగాని, వినోబాజీ అన్నమాటగాని వాస్తవ పరిస్థితులకు అతికేవిగావు.

బొంబాయిలో ఒక రోడ్డుకు కీర్తిశేషులైన సోషలిస్టు నాయకుడు యూసఫ్ మెహరాలీ పేరుపెట్టారు. ఈ నామకరణ మహోత్సవానికి బొంబాయి మేయర్ డాక్టర్ యస్. యస్. పా అధ్యక్షత వహించారు.

ఇంటర్నేషనల్ పరిశీలన

అత్యవసరస్థితి, సంక్షోభం ఏర్పడ్డదన్న వాదన

దేశ సరిహద్దులను రక్షించుకుంటూనే చైనా ప్రభుత్వంతో శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే తన విధానానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉండవలెనా? లేక ప్రభుత్వం, ప్రజలు భారత - చైనా సరిహద్దు సమస్యను సైనికరీత్యా పరిష్కరించుకునేందుకు సన్నద్ధులు కావలెనా?

సమస్య నింతేనూటినా, విస్పష్టంగా ప్రతిపాదించినపుడు ఏ ఒక్కరు తాను రాజకీయ పరిష్కారాన్ని కాక, సైనిక పరిష్కారాన్ని కోరుతున్నానని అనరు. చైనాతో పూర్తి ఘాయాలో యుద్ధంనిజాని కాటాటకొస్తే ఏదేశంతో యుద్ధమైనా - ప్రపంచంలోని అన్ని వివాదాలు శాంతియుతంగా పరిష్కారం కావలెనే విధానం అనుసరిస్తున్న భారతజాతికే ఆ పద్ధతి అనూహ్యం.

అయితే కొందరు వ్యక్తులున్నారు. వీరు, శాంతియుత పరిష్కార పద్ధతిని బహిరంగంగా నిరాకరించకుండానే ఆ పద్ధతి చిత్తశుద్ధితో అమలు జరగకుండా చేసేందుకై ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటారు. భారత ప్రభుత్వం, జూలై 26 న చైనా ప్రభుత్వానికి లేఖ వ్రాసినూ, ఉభయ ప్రభుత్వాలు సరిహద్దు సమస్య పరిష్కారానికై క్రమబద్ధమైన చర్చలు జరిగేందుకనువైన వాతావరణాన్ని కలిగించేందుకు, ప్రాథమిక చర్చలు జరపాలని సూచించింది. ఇలా చేయటం ఈవర్గాలకు సంతోషకరంగా లేదు. పైగా వారికి కోపంగా కూడా ఉంది.

అధికార ప్రతినిధి వర్గాల నివేదికల ప్రాతిపదికపై చర్చలు జరగాలని, చైనా ప్రభుత్వం తిరగు జవాబివ్వడమూ ఈ వర్గాలకు సంతోషం కలిగించలేదు.

ఈ ధోరణి కొనసాగితే, ఉభయ పక్షాలు ప్రయోజనకరమైన సంప్రతింపులు జరిగేస్థితికి రావచ్చు. ఇది ఆ వర్గాలకు ఇష్టం కాని విషయం.

మాక్ మోహన్ గీతను చైనా సాయుధ బలగాలు దాటాయని, ఆ గీతకుదక్షిణాన వున్న స్థానాలపై ఆధిపత్యాన్ని ఆక్రమణ కొనసాగుతూ ఉన్నదనీ ఈ దళలోవార్తలుపత్రికల్లో వెలువడ్డాయి. సంభాషణలను వ్యతిరేకించే వర్గాలకు ఇదొక దైవదత్తమైన అవకాశంగా వచ్చింది. చైనాతో చర్చలు, సంభాషణలు నిరుపయోగమని చెప్పటానికి సాక్ష్యంగా ఈ వర్గాలు ఈ ఉదంతాన్ని వినియోగించుకోజూస్తున్నాయి. ప్రధాని నెహ్రూ లండన్ చర్చలు ముగించుకొని, ఆఫ్రికా పర్యటనను రద్దుచేసుకొని, వెంటనే ఢిల్లీకి తిరిగిరావలెనని, ఇంకా ఏమేమో పిరుకోర్కెలు వెలిబుచ్చుతున్నారు.

కాని, ఈ వర్గాలు ప్రభుత్వాన్ని, తన నిర్ణీత పథాన్నుండి మళ్ళించటంలో విఫలులైనారు. రక్షణ మంత్రి కృష్ణ మీనన్ ఢిల్లీ నుండి న్యూయార్కుకు వెళ్ళేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, సరిహద్దు పరిస్థితిలో సంక్షోభం ఏర్పడ్డదనే భావానికి తావు లేదన్నారు. "పరిస్థితికి దాదాపు మనం అలవాటుపడ్డాము. చాలా కాలంగా సరిహద్దుపై చైనావారి ప్రమాదం కొనసాగుతూ నేవుంది. ఏదైనా తీవ్రఘటన జరిగితే, చర్యతీసుకోబడుతుంది."

స్థానికంగా కొన్ని సంఘటనలు జరిగినప్పుడు చైనావారికి వ్యతిరేకంగా భారతప్రభుత్వం సైనిక చర్యలు తీసుకోవలెనా లేదా అన్నదికాదు, చైనా భారత సరిహద్దు వివాదంపై ప్రభుత్వానికి దాన్ని విమర్శించేవారికి వున్న వివాదం.

అనేకదోట్ల ప్రభుత్వం అలాంటి స్థానిక చర్యలను తీసుకుంటూనేఉంది. నేఫా ప్రాంతంలోనే, అక్కడిపరిస్థితి చెడుకొన్నదనడానికి అవసరమని తాను భావించిన చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది.

ఐతే ఇలాంటి స్థానిక చర్యలతో ప్రభుత్వ విధాన విమర్శకులు తృప్తిపడరు. ఇలాంటి స్థానిక ఘర్షణలన్నీ పరిష్కారమయ్యేవరకూ ప్రభుత్వం చైనాతో చర్చలుకాని, సంప్రతింపులు కాని జరపరాదనేదే వారి కోర్కె.

సమైక్యతపై నివేదిక

డాక్టరుసంపూర్ణానంద్ అధ్యక్షతను ఏర్పడిన జాతీయ సమైక్యతా ఉపసంఘంతనఅంతిమనివేదికనుప్రభుత్వానికందజేసింది. జాతీయ సమైక్యతకు విద్యా విధానానికిగల సంబంధాలను అన్నిదృక్కోణాలనుండి ఈ నివేదికను సమగ్రంగాపరిశీలించినట్లు తెలుస్తున్నది.

నివేదిక నూతనలేనో బహిర్గతం కాదు. పత్రికా విలేకరుల ఊహాగానాల రూపంలో కొన్ని వార్తలు వెలువడ్డాయి. నివేదికపై వ్యాఖ్య చేయటానికి ఈవార్తలు సరిపోవు.

ఉపసంఘ అధ్యక్షుడు డాక్టర్ సంపూర్ణానంద్ చేసిన ఒక ప్రకటనను మాత్రం ప్రస్తావించటం అవసరం. ఇదే కనుక ఉపసంఘం అభిప్రాయమైనట్లయితే, నివేదిక నూచనల విలువ చాలా తగ్గిపోతుందని స్పష్టం.

డాక్టరు సంపూర్ణానంద్ ఇలా ప్రకటించినట్లు వెల్లడయింది. చేలాదిపంచవత్సరాలుగా భారతదేశంలో మానసికసమైక్యతాభావణి బలంగా ఉంది. ఆ భావాన్ని బలపరచటమే ఈ నాడు చేయవలసిన కర్తవ్యం."

భారతదేశ చరిత్రతే కాక, ప్రపంచ చరిత్రను సైతం అధ్యయనం చేసినవారి కొకవిషయం తెలుసు. జాతుల ప్రాతిపదికపై రాజ్యాలు ఏర్పడిన ఆధునిక యుగంలో ఏర్పడిన సమైక్యతకు, ప్రాచీన కాలంలోని సమైక్యతకు గుణాత్మకమైన తేడా ఉంది. ఈరెండు 'సమైక్యత'లమధ్య మూల అంశాలకు సంబంధించినంత వరకు, ఉత్తరదక్షిణ ధ్రువాలంత వ్యత్యాసముంది.

ప్రాచీన కాలంలో ఒకరకమైన సమైక్యత ఉన్నమాట నిజం. ప్రాచీన ఇండియా, గ్రీస్, రోం, ఆస్ట్రేలియా, బాబిలన్‌లో వర్ధిల్లి సామ్రాజ్యాలు, మానవసమాజానికి ప్రాచీన సమాజం అందించిన గొప్ప వారసత్వమనే విషయంలో సందేహం లేదు.

ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాల ప్రజలను సమైక్యంగా వుంచటంలో ప్రాచీన మత విశ్వాసాలు గొప్పగా తోడ్పడినమాటా నిజం. భారతదేశంలో ఉద్భవించిన మతాలూ ఈ కోవలోకే వస్తాయి.

ప్రాచీన సమాజానికి చెందిన ఈ రాజకీయ, మతశక్తులు మానవ నాగరికతకు చేసిన ఉపకారాన్ని గుర్తించవలసిందే. కాగా ఈ సమైక్యతాశక్తులకు ధృఢమైన ఆర్థిక పునాదులున్నవని మాత్రం చెప్పలేము. ఇందుకువిరుద్ధంగా ఆధునిక కాలంలోని సమైక్యతాశక్తులు అభివృద్ధి అవుతున్న ఆర్థికవ్యవస్థపై ఆధారపడి ఉన్నవి. ఈ ఆర్థికవ్యవస్థకు పారిశ్రామిక సాంకేతిక అభివృద్ధి పునాది. ఆర్థికవ్యవస్థలోని ఈ మార్పుల వలన ఏర్పడిన పరిస్థితులు ఫలితంగా, విచ్ఛిన్నకరశక్తులు, వెనుకటి సమాజాలలో సమైక్యతాధోరణుల పురోగతిని అడ్డుకొన్న విధంగా, ఈనాడు అడ్డుకోలేవు.

18, 19 శతాబ్దాలలో యూరప్‌లోని ప్రతి దేశము ఈ పరిణామం చెందింది. ఈ పరిణామంలోనుండే జాతులప్రాతిపదికపై ఏర్పడినరాజ్యాలు ఏర్పడ్డాయి. ఇండియా, ఆసియా, ఆఫ్రికాల్లోని ఇతర దేశాలు ప్రస్తుతం ఈ పరిణామ దశలో ఉన్నాయి.

ఈ పరిణామాన్ని ప్రాచీన సమాజ అవశేషాలు వర్ణ విభేదాలు, కులతత్వం, ప్రాంతీయతత్వం, తెగల వేర్పాటు ధోరణి - వంటి సిద్ధాంతాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జాతీయ సమైక్యతకై కృషిచేస్తున్న నూతన శక్తులకు, ప్రాచీనసమాజఅవశేషాలకు జరుగుతున్నఘర్షణ, జాతీయ సమైక్యతకై నేడు జరుగుతున్న పోరాటంలో ముఖ్యాంశం.

కనుక సమైక్యమైన ప్రాచీన సమాజం అవేదృశ్యాన్ని మన ముందు ఈనాడుంచటం నిరుపయోగం. ఆధునిక సమస్యలను ఈ ప్రాచీన సమానాసాయంతో పరిష్కరించగలమని కోవటం పొరపాటు. అసమానత్వాలు, కుల విభేదాలు, మతకలహాలు, స్థానిక, ప్రాంతీయ, తెగల వేర్పాటు ధోరణులు మొదలైన ప్రాచీన అవశేషాల నుండి పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి చెందినఆధునిక భారతదేశాన్ని నిర్మించటం నేటి సమస్య.

సంపూర్ణానంద్ అధ్యక్షతను ఏర్పడిన మానసిక సమైక్యతా ఉపసంఘం ఈ పని చేయటానికి ప్రయత్నిస్తున్నదా? వారి పూర్తి నివేదిక వెలువడినమీదటగాని ఇందుకు సమాధానం చెప్పలేము.

వైఫల్యాలు, సంక్షోభాలు, ప్రమాదాలు....

రాజధాని నగరమైన ఢిల్లీ, విద్యుత్ కొరతనుండి బైట పడీ పడకముందే నీటికొరతను ఎదుర్కొన్నది. రెండు నెలల లోపుగా ఢిల్లీ పౌరులు తమ నిత్య జీవితానికి సంబంధించి రెండు తడవలు తీవ్రమైన ఇబ్బందులకు గురికావలసి వచ్చింది.

మొదట ఏర్పడిన విద్యుత్ కొరత పౌరుల నిత్య జీవితానికి ఎంతో అసౌకర్యం కలిగించగా, మిమ్మట ఏర్పడిన నీటికొరత, పౌరుల ఆరోగ్యానికే భంగం కలిగించేదిగా తయారైంది. కొన్ని ఏండ్ల క్రితం ఇలాంటి నీటికొరత ఫలితంగానే, పచ్చకామెర్ల వంటి అంటువ్యాధులు వ్యాపించి, వేలాది పౌరులఆరోగ్యాలుకెడియిపోనవిషయం గుర్తు చేసుకోవటం అవసరం.

ఈ దుస్థితి దేశరాజధానికి మాత్రమే కాదు. దేశంలోని నలుమూలల ఉన్న పెక్కు పట్టణాలు, ఎప్పుడో ఒకసారి ఈ విద్యుత్ కొరత పెదుర్కొన్నవే. బొంబాయి, కలకత్తా, మద్రాసు, కోయంబత్తూరులాంటి పారిశ్రామిక నగరాలలో ఈ కొరత ఒక దీర్ఘ వ్యాధిగా తయారైంది.

ఈ పారిశ్రామిక నగరాలలోని అధికారుల అసమర్థత వలన విద్యుత్‌కొరత ఏర్పడి వేలాది కార్మికులు నిరుద్యోగులు కావటం, లక్షల రూపాయల విలువగల ఉత్పత్తి నష్టపడటం, జరుగుతున్నది.

అత్యావశ్యకమైన వైద్యాలకు నీటిసప్లయికి మాత్రమే పరిమితమైలేవు. ఇటీవల రైల్వే ప్రమాదాలు విపరీతంగా హెచ్చాయి. రైల్వే రవాణా నిర్వహణలో తీవ్రమైన లోపాలున్నాయని ఈ ప్రమాదాలు విదితం చేస్తున్నాయి.

ఈ వైఫల్యాలకు, సంక్షోభాలకు, ప్రమాదాలకు ప్రకృతి సిద్ధమైన వరదలు అనావృష్టివంటివి కారణాలు కావు.

పథకాలు రచించటంలోనూ, అంతకంటేకూడా వాటిని అమలు జరపటంలోనుబాధ్యులైనవారు పదిర్శిస్తున్న అలక్ష్యం ఇందుకు కారణం. కొన్ని సందర్భాలలో క్రింది స్థాయికి చెందిన ఉద్యోగులుకూడా ప్రమాదాలకు, బాధ్యులైతే వి వుండవచ్చు. కాని చాలా సందర్భాలలో ఉన్నత స్థాయికి చెందిన ఉద్యోగులదే ఈ ప్రమాదాలకు బాధ్యత అని స్పష్టంగా చెప్పవచ్చు.

మరొక అంశం కూడా చేర్చవలసి ఉంటుంది. క్రిందిస్థాయి ఉద్యోగులు ఈ ప్రమాదాలకు బాధ్యులైన సందర్భాలలో కూడా, నిజమైన బాధ్యత ఉన్నతాధికారులదే అవుతుంది. ఏమంటే క్రిందివారిని అజమాయిషీ చేయవలసిన పని వారిదే కనుక.

అత్యంత విషాదకరమైన అంశ మేమంటే ఈ ప్రమాదాలకు కారకులైనవారు, తమ బాధ్యతలను అంగీకరించటానికి సిద్ధంగాలేరు, ఢిల్లీలో విద్యుత్ కొరత ఏర్పడ్డప్పుడు అందుకు బాధ్యత ఎవరిది అని ఢిల్లీ, పంజాబ్ అధికారులమధ్య,అసహ్యకరమైన వివాదం జరిగిన విషయం గుర్తుచేసుకోవాలి తప్పు మరొకరిమీదికి నెట్టవేయాలని అధికారులలో వ్యక్తమౌతున్న ఈ ధోరణి, సమస్యల సక్రమ పరిష్కారానికి అతి తీవ్రమైన ప్రతిబంధకం.

ఈ సమస్యపట్ల ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు శ్రద్ధ వహించవలసిన సమయం వచ్చింది. నిటారానికి ఇప్పటికే ఎంతో కాలహరణం జరిగింది. ప్రణాళికలనుగురించి ఎంతచెప్పినా ప్రభుత్వం పత్రాలలో ఎన్ని లెక్కలు ప్రకటించినా; అనుక్షణమూ ప్రతి విభాగంలోనూ, పథక రచనలో వాటిని అమలు చేయటంలో వైఫల్యాలు, సంక్షోభాలు, ప్రమాదాలు జరిగి లక్షలాది ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ప్రణాళికారచన అవసరమూ, ఉపయోగకరమూ అన్న నమ్మకం ప్రజలకు కలగటం కష్టం.

వ్యాధినికాక, లక్షణాలను మాత్రం నయం చేయడం

నాలుగణాల సభ్యత్వాన్ని రద్దు చేయాలని, తిద్వారా దొంగసభ్యత్వ సమస్యను పరిష్కరించాలని కాంగ్రెసు నాయకత్వం చేస్తున్న ఆలోచనను మాస్తుంటే, నాలుగణాల సభ్యత్వం కాంగ్రెసులో ఏర్పడిననాటిస్థితి జ్ఞప్తికి వస్తున్నది.

ప్రజాసామాన్యానికి కాంగ్రెసుతో సంబంధం ఏర్పరచాలని నలభై ఏండ్ల క్రితం గాంధీజీ ఉహించాడు. కొద్దిమంది మేధావులకుమాత్రమే కాంగ్రెసు సంస్థ పరిమితమై ఉండేస్థితి అంతం కావలెనని ఆయన కోరారు. భారతీయులందరూ, అతి ఉన్నత స్థాయినుండి అతితక్కువ స్థాయివరకూ, జాతీయ సంస్థలో చేరి, స్వతంత్ర, ప్రజాతంత్ర భారతదేశ నిర్మాణానికై జరిగే పోరాటంలో భాగస్వాములు కావలెనని ఆశించాడు.

స్వరాజ్యంకొరకు పోరాడాలానే, ప్రతిజ్ఞకు అంగీకారం వెలిబుచ్చి, అందరికీ అందుబాటులో ఉండే చందాను చెల్లించిన ప్రతి ఒక్కనికీ కాంగ్రెసు సభ్యత్వం అందుబాటులో ఉండేటట్లు ఆయన చేశాడు.

నాలుగణాల సభ్యత్వం పద్ధతి అవిధంగా ఏర్పడ్డది. సామాన్య ప్రజలను ఉద్యమంలో చేర్చటానికి సాధనగా అది ఏర్పాటైంది. ఈ నాడు అధికార వ్యామోహితులైన రాజకీయనాయకులు తమ ముఖాతిగాదాలకై వినియోగించుకొనే సాధనగా ఇది మారినట్లు వింటున్నాము.

కాంగ్రెసు సభ్యులను చేర్పించటం అంటే, సామ్రాజ్య వ్యతిరేక పోరాటానికి సైనికులను రిక్రూట్ చేయటమనే భావం ఈనాడు లేనే లేదు. వేర్వేరు ముఠా నాయకులు, తమ ముఠాలను బలపరచుకోటానికి ఈసాధనను నేడుపయోగించుకుంటున్నారు.

కాంగ్రెసు సంస్థ ఎంత హీనస్థితికి దిగజారిందో ఇది తెలియజేస్తుంది. అయితే కాంగ్రెసు నాయకత్వం నూచించే పద్ధతి ఈ జబ్బుకు విరుగుడు మాత్రం కాదు. కాంగ్రెసు నాయకులు తమ ముఠా తగాదాలు కొనసాగించడానికి నాలుగణాల సభ్యత్వమొక్కటే మార్గం కాదు! ఈ మార్గం మూతపడితే మరో మార్గం చేసుకుంటారు. ఏదో ఒక నిర్మాణరూపానికే ఈ జబ్బుపరిమితమైనదాదు పాలకవర్గ పార్టీ యావత్తూ పూర్తిగా కలుషితమైందనే వాస్తవమే అసలు జబ్బు. ఈ జబ్బుకు శేంద్ర కాంగ్రెస్ నాయకత్వం విరుగుడుని పెట్టగలదా?

(సెప్టెంబరు 19)

అధికారభాషలుగా ఇంగ్లీషు స్థానే భారతీయ భాషలు

అన్ని రాష్ట్రాల్లో వెంటనే అమలులోకి రావాలని హిందీ రచయితల మహాసభ తీర్మానం

అలహాబాద్, సెప్టెంబరు 23

హిందీ మాట్లాడే ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, పబ్లిక్ సంస్థలు అన్నీ ప్రతిరంగంలోను ఇంగ్లీషు స్థానంలో హిందీని, అలాగే ఇతర భాషా ప్రాంతాలలో ఆయా ప్రాంతీయ భాషలను వెంటనే అమలు పరచాలని నేడిక్కడ హిందీ రచయితల మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

కేంద్రంలోగాని, ఏ ఒక్క రాష్ట్రంలోగాని నిర్దిష్ట సమయం వరకు లేదా అనిర్దిష్ట సమయం వరకు ఇంగ్లీషు తోటిఅధికార భాషగా ఉండడమంటే, మన జాతీయ అభిమానానికి, ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా ఉండటమే గాకుండా, అభివృద్ధి నిరోధకంగాను, విశ్వతకు, జాతి పురోగతికి ఆటంకంగాను, సమ్మదాయకంగాను కూడ ఉంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు.

అన్నిప్రాంతాల ప్రజలు ఉత్తర ప్రత్యుత్తరాలు, యితరపని యావత్తూ స్వభాషలలో సాగించాలని, ప్రభుత్వ కార్యాలయాలనుండి ఇంగ్లీషులో వచ్చే కాగితాలను స్వీకరించ నిరాకరించాలని పిలుపు ఇచ్చారు.

అఖిలభారత రచయితల సమావేశాన్ని ఏర్పాటుచేయాలని 'సాహిత్యకార్ సంసద్'ను కోరుతూ వారు మరో తీర్మానం చేశారు.

ఆలిండియా రేడియో ప్రస్తుత భాషావిధానంపట్ల తీవ్ర అసంతృప్తి వెల్లడించారు.

ఆంధ్ర యూనివర్శిటీ

యమ్. బి. ఎ. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, సెప్టెంబరు 23

1962 జూన్ మాసంలో జరిగిన యమ్. బి. ఎ. డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నెంబర్లు ఈ క్రింద నిస్తున్నాం.

ప్రథమశ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయశ్రేణి: 1437 1438 1439 1443 1444 1446 1448 1449 1450 1452.

తృతీయశ్రేణి: 1435 1436 1440 1442 1445 1447 1451 1453 1454 1455.

పంజాబులో మృతులసంఖ్య 17కు పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

అమృతసర్ జిల్లాలో ఇళ్ళు కూలి మరో అయిదుగురు మరణించారు. దానితో ఇటీవల కురిసిన వర్షపు వలన సంభవించిన ప్రమాదాలలో చనిపోయిన వారి సంఖ్య 17కు పెరిగింది.

'ప్రణాళికలకై పన్నులు వేయక తప్పదు'

అయితే మరీ భారం పెంచరాదని యువజనకాంగ్రెసులో హోంమంత్రి శాస్త్రి

తిరుపతి, సెప్టెంబరు 23

"ప్రణాళికలను అమలు జరపటానికి పన్నులు విధించక తప్పదు. అయితే ప్రజలపై విపరీతమైన భారంమోపరాదు. నేడు అధికధరలవల్ల సామాన్య ప్రజానీకం కష్టపడుతున్నమాట వాస్తవం" అని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు యువజన కాంగ్రెస్ అయిదవ మహాసభకుప్రారంభోత్సవంచేస్తూఅన్నారు.

ఒకవైపు అభివృద్ధి కార్యక్రమం కొనసాగుతుండగా మరొకవైపు సామాన్యప్రజలపై భారంకూడ పెరుగుతున్నదన్నారు.

ప్రతిపక్ష పార్టీలన్నీ మితవాద భావాలను ప్రతిబింబించేవనీ, కాంగ్రెస్ ఒక్కటే దేశాన్ని ఉద్ధరించగలదనీ అన్నారు.

యువకులు జాతీయసమైక్యతకు కృషిచేయాలని కోరారు.

శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు: స్వాతంత్ర్యం వచ్చిన పదిహేనవ సంవత్సరాలకు భారతదేశం సరిహద్దులలో అనేక దురాక్రమణలను ఎదుర్కోవలసి వచ్చింది. కొన్ని సార్లు పాకిస్తాన్, కొన్నిసార్లు చైనా జరుపుతున్న దురాక్రమణలను మనం ఎదుర్కొంటున్నాము.అయితే,దేశంలోఏర్పడినసంఘీభావం మూలంగా ఈ దాడులను ఎదుర్కోగలుగుతున్నాము. చాలా వైపుల నుండి కవ్వింపుచర్యలు జరుగుతున్నా, ప్రజలు అప్రతిమానమైన ఓర్పు, స్థైర్యం ప్రదర్శించారు."

దేశాన్ని విచ్ఛిన్నచేసే శక్తులు మూడేవున్నాయనీ, అవి అఖిల భారత సర్వీసులు, సాయుధబలాలు, కాంగ్రెస్ పార్టీ అని శాస్త్రి అన్నారు.

ప్రజలు దౌర్జన్యపద్ధతులువిసర్జించి, తమ విభేదాలను ప్రజాస్వామిక పద్ధతులలో పరిష్కరించుకోవాలన్నారు.

జాతీయ సమైక్యతసమితివారుశాంతి ప్రతిజ్ఞా పత్రాలను లక్షల సంఖ్యలో పంచిపెడుతున్నారని, శాంతి పద్ధతుల్లో విశ్వాసమున్నవారు వీటిపైన సంతకం చేయాలనీ శ్రీ శాస్త్రి కోరారు.

ప్రజల మధ్య వస్తున్న ఘర్షణల మూలంగా పోలీసు కాల్పులు జరుగుతున్నవనీ, అహింస సూత్రానికి కట్టుబడి వున్న కాంగ్రెస్ పార్టీ నిర్వహ

"ఆధునిక మహిళలు భారతదేశ చరిత్రను తిరిగి రచిస్తారు"

సాంఘిక దౌష్ట్యానికి గురి అవుతున్న స్త్రీజాతి తరపున నిలబడి అర్ధ శతాబ్దం క్రిందట మహాకవి గురజాడ చేసిన శంఖారవం

ఆయన రచనలలో సమకాలీన జీవితానికి ప్రతిబింబాలైన కొన్ని స్త్రీ పాత్రలు

"ఈ సమాజంలో స్త్రీలకన్నీటి గాథలకు కారణం నాకు తెలుసును. తిరిగి వివాహమాడ కూడదనే నియమం, విడాకుల హక్కులేని కారణం, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం స్త్రీల కన్నీటిగాథలకు హేతువులు. ఆధునిక మహిళలు భారతదేశ చరిత్రను తిరిగి రచిస్తారు." అని మహాకవి గురజాడ అర్ధశతాబ్దం క్రిందట స్త్రీజాతి తరపున నిలబడి శంఖారావం చేశారు. ఆయన అన్నట్లుగానే ఆధునిక మహిళలు నేడు సమాజంలో తమసాంఘిక, ఆర్థిక హక్కులకోసం పోరాడుతూ తమకు జరిగిన, జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొంటూ సమానహక్కులను సాధించుకుంటున్నారు. సమకాలీన జీవిత ప్రతిబింబాలైన స్త్రీల పాత్రలను మహాకవి గురజాడ తన రచనలలో సృష్టించి, వారి కన్నీటి గాథలను లోకానికి చాటినందుకు ఈ శతదినోత్సవాల సందర్భంలో వారికి జే జే లర్పిస్తారు.

మహాకవి గురజాడఅప్పారావుగారు సమకాలీన జీవితాన్ని వాస్తవికంగా చిత్రించడమేగాక నాటి కిళిల సమాజాన్ని సంస్కరించి, నూతన సమాజ వ్యవస్థను నిర్మించవలసిన ఆవశ్యకతను తమ కావ్యాలలో ధ్వనింపజేశారు. అందుకుగాను ఆనాటి సమాజ వ్యవస్థలో వున్న చెడుగును అడుగడుగునా వ్యక్తం చేసే రచనలను ఆయన చేశారు. ముఖ్యంగా స్త్రీలు ఆనాడు ఎంత అధోగతిలో ఉన్నారో, వారు ఎన్ని అన్యాయాలకు, అక్రమాలకు గురి చేయబడుతున్నారో గుండెలు కలచి వేసే విధంగా చిత్రించారు. ఒక్కొక్క రచనలో ఆనాటి స్త్రీల ప్రతినిధులను ఒక్కొక్కరిని ఎంచుతున్నాయి.

ఆనాటి స్త్రీలను అతి దైన్యావస్థకు గురి చేసిన సాంఘిక దురాచారాలు కన్యాశుల్కం, అతి బాల్యవివాహాలు, నిర్బంధ వైధవ్యం, పడుపు వృత్తి, మున్నగునవి.

డబ్బు కాసించి ముక్కుపచ్చలారని ముదుసలిడొక్కలను కాటికి కాళ్లు చాచుకున్న వృద్ధులకు యిచ్చి వివాహం చేయడం ఆనాడు సర్వసామాన్యం. కన్యలను వృద్ధులు కొనుక్కోడానికి యిచ్చే ఈ కన్యాశుల్క దురాచారంగురించి మహారాజు ఆనంద గజపతి, గురజాడ అప్పారావుగార్లు సమాచారం సేకరించారు. మూడు సంవత్సరాల్లో ఇట్టిని 1034 వివాహాలు (విశాఖజిల్లాలోని బ్రాహ్మణుల యిండ్లలో జరిగిన వివాహాలకు మాత్రమే ఈ లెక్కలు పరిమితమయ్యాయి) జరిగాయి. ఏడాదికి సగటున 334 చొప్పున జరిగిన ఈ వివాహాలలో 5 ఏళ్ళ బాలికలు 99 మంది, 4 ఏళ్ళ బాలికలు 44 గురు, 3 ఏళ్ళ బాలికలు 86 గురు, 2 ఏళ్ళ బాలికలు ఇద్దరు, 1 ఏడాది బాలికలు 3 గురు ఉన్నారు. ఒక ఏడాది వయస్సులో పెళ్ళి జరిగిన బాలికలకు రు. 350 నుండి రు. 400 వరకు శుల్కాన్ని తల్లిదండ్రులు తీసుకున్నారు. (ఇప్పటి లెక్కల ప్రకారం రు 1200 నుండి రు 1600) కడుపులో ఉన్న పిల్లలగురించికూడా పెళ్ళి చేశారాలు జరిగే ఘోరమైన సాంఘికస్థితి ఆనాడు ఉండేది. ఈ అతి బాల్యవివాహాలు సృష్టించిన సమస్య బాల్య విధవతుల సమస్య. పురుషులు పునర్వివాహం చేసుకోవచ్చుగాని స్త్రీలు పునర్వివాహం చేసుకోకూడదు. నిర్బంధ వైధవ్యం ఫలితంగాను, పడుచు భార్యలు - వృద్ధ భర్తల అననుకూల దాంపత్య ఫలితంగాను సమాజంలోరహస్యంగా వ్యభిచారం, భ్రూణహత్యలు, నైతికపతనావస్థ సంభవించేవి.

ఆనాటి దుష్ట సాంఘిక జీవితానికి సమకాలదర్పణమనదగిన కన్యాశుల్కం నాటకంలో అప్పారావుగారు సృష్టించిన స్త్రీ పాత్రలు, నిర్బంధ వైధవ్యం క్రింద జీవితం మోడువారిన బుచ్చమ్మ, విధిలేక పడుపు వృత్తికి దిగిన కుసుమాబాయి; పునర్వివాహం చేసుకోవాలన్నా అవకాశం లేక రహస్యంగా వాంఛలను తీర్చుకోనే మీనాక్షి మున్నగునవి. ఇవిగాక అప్పారావుగారు తమ కథానికల్లోను, నుత్యాలసరాల గేయాల్లోను ఆనాటి స్త్రీల దైన్యస్థితిని తెల్పే అనేక పాత్రలను మనకు సాక్షాత్కరింపజేశారు.

పూర్ణమ్మ

ముదుసలి మగనికి ముడిపెట్టిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ గురించి కలువల పూర్ణమ్మకు అప్పారాయ మహాకవి రచన ద్వారా అమరత్వం సాధించుకుంది.

మెటిల్డా

వృద్ధునికి వివాహం చేయబడి జీవచ్ఛవంలా బ్రతుకుతున్న యువతి విషాదగాథ "మెటిల్డా". తమ కాలంలో ఇటువంటి యువతుల గాథలను ఎన్నింటినో చూసి, విని అప్పారావుగారు ఈ కథను వ్రాశారు.

మెటిల్డా అపరూప సౌందర్యవతి. ఆమె "పసుపురాసుకొని స్నానమాడినైని బంగారు ఛాయలు దేలిన మేని సొంపు, నెమలి ఫింఛమువలె ఒడలును కమ్మి చెదిరిన తలకట్టూ, బావిలోంచి నీరుతోడుతూ పక్కకి తిరిగి తలఎత్తి అటూయిటూ చూసిన కన్నుల తళుకూ. మోము అందమూ" ఒక్కసారి చూస్తే కన్నులకు కట్టినట్టు ఉంటాయి. అటువంటి సౌందర్య దేవతకు "ముసలిపులి" వంటి మగడు. యాభైఆయిదు, యాభైఆరు వయస్సు. పెద్ద కళ్లూ, కోరమీసాలూ, స్పోటకం మచ్చల మొహం కల్గినవాడు. ఇటువంటి మగనితో మెటిల్డా దాంపత్య సుఖం ఏమి అనుభవించుతుంది? పైపై మెటిల్డా కూడుకోసం తప్పా, నుదుటంతా తప్పా. ఆమె యిల్లు కదలకూడదు. గుమ్మంలోకికూడ రాకూడదు. ముసలి వదిన కాపలా. రెక్కలు విరిచి కట్టి పంజరంలో దాచిన ఈ అందాల చిలుక ఒక కాలేజీ విద్యార్థి కంటబడుతుంది. "మనసులో చెడుచింత లేకపోతే సాగనైన ఈ స్త్రీనిచూస్తే తప్పేమి?" అని అతగాడు రోజూ యింటి ముందు నుంచి ఆమెవైపుచూస్తూ వెడతాడు. అసలే నిత్యం అనుమానించబడుతూన్న మెటిల్డా బ్రదుకు భగ్నమవడానికి ఈ కాలేజీవిద్యార్థి చేస్తవాలు. "ముసలిపులి" కాలేజీ విద్యార్థిని అడ్డుకొట్టి యింట్లోకి పిలిచి "నా పెళ్ళాం చేప్పు చూస్తున్నావా" అని రౌద్రాకారంతో అడుగుతాడు.

భార్యను లోపల్నుంచి రమ్మంటాడు మెటిల్డా రాగా "వస్తావా, రావాలంజా" అన్న కేకతో వచ్చి తలవంచుకు నిలబడింది మెటిల్డా. అంతకంటే ఏమి చేస్తుంది? తానేమి ఎరుగును? "మీరు, మీ నేస్తులూ నా కాపరం మన్ని నివ్వరా? తలవంచుకు మీ తోవను మీరుపోతే నేబ్రదుకుతాను. లేకపోతే నా ప్రాణభంగం అని" చీటికిమాటికి ఆ కాలేజీ విద్యార్థులకు సంపుతుంది. కాలేజీ విద్యార్థులు కూడబలుక్కుని మెటిల్డా జీవితం మరింత నరకప్రాయం కాకుండా జాగ్రత్తపడతారు. మెటిల్డామీద మనసు పడిన విద్యార్థిని మందలించి,అతనిని జాగ్రత్తపెడతారు. మెటిల్డా యోగ్యతాలని రుజువు చేసుకుంటుంది. "నా పెళ్ళాం బహుబుద్ధి పన్నుకోలేదు. ఎక్కడికి కావలిస్తే అక్కడకు వెళ్ళమన్నాను. ఎవరిని కావలిస్తే వారిని చూడమన్నాను. ఎక్కడికీ వెళ్ళకోరలేదు. ఎవర్నీ చూడకోరలేదు"అని ముసలిపులి భార్యకు సర్టిఫికెట్ యిస్తాడు.

మెటిల్డా అందమూ, యవ్వనమూ అడవికాచిన వెన్నెల. ఆమెను ఆనాటి వివాహవ్యవస్థ ముసలిపులితో శాశ్వతంగా బంధించివేసింది. ఆమె ఈ బంధనాన్నుండి విడిపడటానికి సమాజ నిబంధనలు అంగీకరించవు. నరకకూపం లాంటి ఆదాంపత్యంవదలి లేనకనురూప వయస్కుడైన యువకుని తిరిగివివాహం చేసుకోడానికి అవకాశం లేదు. ఆమెకు విడాకుల హక్కులేదు. మాటలనే బాకులతో ముసలిపులి పొడిచి పొడిచి వదలిపెట్టినా,ఆగాయాలనుండి రక్తం స్రవించుతున్నా పెదవి మెదపకుండా మౌనమే శరణ్యంగా ఆమె జీవించాలి. "చెప్పు! నా పెళ్ళాంతోదం గాఉందా? అది నీకు కనబడేన్నాడు ఎక్కడ ఆనందంగా ఉండేమాటు నిజమేనా? ... అయితే ఈ ముందని తీసుకుపో! నీకు దానం చేశాను తీసుకుపో!" అని ముసలిపులి అంచిన అరుపులూ మెటిల్డాకు బాకుపోటులు. స్త్రీని అక్షరాలా బానిసచేసి నిరంకుశ సాంఘిక కట్టుబాట్లనే తాళ్ళతో బంధించి పొడిచిన మాటల ఈటెలు!

పూర్ణమ్మ ముసలి మగనితో కాపరానికి వెళ్ళి నిరాశారిత ఆత్మాహుతి చేసుకుంటే, మెటిల్డా సమాజ నిరంకుశత్వం కింద నలిగిపోయి మనుగలేని, మమతలేని మనువుకు "ఆత్మార్పణ" చేసుకుంది!

జీవిత సంఘర్షణను మహోన్నతంగా చిత్రించిన కథానిక మెటిల్డా.

సరళ

అందచందాలు, తగుపాటి విద్యా విజ్ఞానాలు ఉన్నప్పటికీ వేశ్యాకులంలో పుట్టడం వలన ఎవరూ వివాహం చేసుకోకుండా చివరకు వేశ్యగా వేతప్పసమాజంలో సగౌరవంగా, నీతివంతంగా జీవించ జాలనియువతి సరళ. ఆమెను ప్రేమించి భార్యగా చేసుకోడానికి ముందుకు వచ్చినవారు ఎవరూలేరు. కాని ఆమె సౌందర్యం,యవ్వనం మాత్రం కావాలి. అవినీతి జీవితానికి, సామాజిక వ్యవస్థకు ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోలేని విద్యార్థికుడు ప్రొఫెసర్ రంగనాథం ఆమెను "నిన్నెవరు ప్రేమించడంలేదూ?'అనిఅడుగుతాడు.'నన్నా? ప్రేమించడమా? ప్రేమించడం, ఎంత వింత మాటలండీ మీవి" అంటుంది సరళ. "మాఅమ్మ ఉందీ అంటే అది అమ్మే కాదు. పోనీ మాయింటికి వచ్చే మనుష్యులో అంచే వాళ్ల ప్రేమ అనే మాట ఒకటి ఉందనే విషయం విని ఉండరు" అంటుంది. ఉన్నట్టుండి సరళ ఒక పన్న చేస్తుంది. "నాబోటి భోగం పిల్లను ఏ మర్యాదస్తుడు పెళ్ళాడతాడో? మీరే చెప్పండి" అని. అంతవరకు ప్రొఫెసర్ బుర్రకు ఈ ప్రశ్న తట్టలేదు. నీతిగా ఋజుమార్గంలో జీవించడానికి అవకాశాలున్న సమాజంలో పతితలు కూడా నీతిగానే జీవించడానికి ప్రయత్నిస్తారు. అందరిచే నీచంగా చూడబడే పడుపువృత్తిని కావాలని వారు అవలంబించరు. "సంస్కార్త హృదయం" అన్న కథానికలో అప్పారావుగారు సరళ పాత్రద్వారా ఈ సత్యాన్నే లోకానికి చాటారు.

కమలిని

అది బాల్య అతి వృద్ధ వివాహాలకు, పడుపువృత్తికి బలియైన నిస్సహాయ స్థితిలో ఉన్న స్త్రీల పాత్రలతో బాటు చైతన్య యుతంగా సమాజ నిరంకుశత్వాన్ని, పురుషుల చెడు ప్రవర్తనను ఎదుర్కొన్న స్త్రీ పాత్రలనుకూడా అప్పారావుగారు చిత్రించారు. 'దిద్దుబాటు' అనే కథానికలో కమలిని పాత్ర 'అటువంటిది'. కథలో ఆమె తానై ప్రత్యక్షంగా కనపడదు. కాని కథ అంతటా ఆమేప్రత్యక్షమవుతుంది.

(మిగతా 4 వ పేజీలో)

కథానిక:

దిద్దుబాటు

మహాకవి గురజాడ

"తలుపు! తలుపు!"

తలుపు తెరువబడలేదు. ఒక నిముషమత డూరుకొనెను.

గదిలోని గడియారము టింగుమని ఒంటిగంట కొట్టనది.

"ఎంత ఆలస్యము చేస్తిని? బుద్ధి గడ్డితిన్నది. కేపటినుంచి జాగ్రత్తగా వుంటాను. యాంటినాచల్లా పోయి సానిదాని పాట సరదాలో మనస్సు లగ్నమైపోయినది. ఒక్క పాట సరదాతో కుదరలేదు. మనిషిమీదకూడా సరదా పుడుతున్నది. లేకుంటే... పోకిరీ మనిషివలె పాట ముగిసిన దాకా కూర్చోవడమేమిటి? ఏదో వక అవకాశము కలుగజేసికొని దానితో నాలుగు మాటలు ఆడడపు ఆసక్తి ఏమి? ఇదుగో లెంపలు వాయించుకుంటున్నాను. రేపటినుంచి మరిపాటకు వెళ్ళను నిశ్చయం. నిశ్చయం..... గట్టగా పిలిచితే కమలిని లేవలదు. పిల్లగా తలుపు తెట్టి రాముడిని లేప మనిగితిని. బడిలేకుండా ప్రక్కచేరి పెద్ద మనిషి వేషము వెయ్యవచ్చును.

గోపాలరావు తలుపు చేతనంటగానే తెరుక్కనిపడబోయెను. "అరెయిదేమి!" కొక్కి మెల్లన తెరవ నడవలో దీపము లేదు. అంగణము దాటితే నా పడకగది తలుపు తీయనందున దీపము లేకుండెను చడి చేయక అడుగు వేయుచుమంచము దరికి పోయి మలినిద్రించు చుండెనా మేల్కొని యుండెనా యని కనుగొన యత్నించెను. గాని, యేర్పరింపలేడయ్యె. అంతట జేబునుండి అగ్గిపెట్టె తీసి పుల్ల వెలిగించెను. మంచముపైని కమలిని కానరాలేదు. నిశ్చేష్టుడై చేతి నుండి అగ్గిపుల్ల నేల రాలెను. గదినీ, అదిని మనస్సునూకూడ చీకటిక్రమ్మెను. పెట్టె శంకలును, అంతకు పెట్టె సమాధానములును మనస్సున పుట్టుచు, గిల్లుచు వ్యాకులతి కలుగజేసెను. బుద్ధి తక్కువకు తనయందో, కానరామికి కమలిని యందో యేర్పరింపరాని కోపావేశమును, చీకాకును కలిగెను. నట్టి వాకిటకేవచి పిలువ, చుక్క కాంతి దాపిగాని, దాసుడు గాని కనపడలేదు. వారికి తగిన శిక్ష ఉరిశిక్షయే యని గోపాలరావు నిశ్చయించెను.

తిరిగి గదిలోనికిపోయి దీపము వెలిగించి, గది నలుదెసల పరికించెను. కమలిని కానరాలేదు. వీధిగుమ్మము చేరి తలుపు తెరచియాడ చుట్ట కాల్చుచు తలయెత్తి చుక్కల పరికించుచున్న రాముడు వీధిదీపము కానవచ్చెను. పట్టరాని కోపముతో వానినిచూచి గోపాలరావు "రామా! రా!" యని పిలిచెను. రాముడు గతుక్కుమని చుట్టపారవైచి "బాబు" అని దగ్గరెను.

"మీ అమ్మేదిరా?"

"మా అమ్మా? యింటనున్నది బాబూ."

"మీఅమ్మ కాదురా! బుద్ధిహీనుడా నా భార్య"

"అమ్మగారా? ఎక్కడుంటారు బాబు? పడుకున్నారు."

"ఇంట్లోనే లేదు!"

రాముడి గుండెలో దిగులు ప్రవేశించెను. గుమ్మములో అడుగు పెట్టగానే రాముని వీపుపై విశగుద్దులు రెండు పడెను.

"చంపివేస్తిరిబాబు" అని రాముడు సేల కూలబడెను.

గోపాలుడు సదయ హృదయుడు. అక్రమ మాచరించితినను జ్ఞానము వెంటనే పొడమి ఆగ్రహావేశము దిగబారి పశ్చాత్తాపము కలిగెను. రాముని చేత లేవనెత్తి వీపు నిమిరి పశువువలె నానరించితినని అనుకొనుచు గదిలోకి తీసికొని పోయెను. పురీపై కూర్చుని "రామా, ఏమాయరా!" యని వైన్యముతో ననెను.

"ఏటో మాయలా వుంది."

"పుట్టింటికి వెళ్ళియుండునా?"

"అంతవాడు కారనా, బాబు? కోపగించితే చెప్పలేకుగాని, ఆడాయ చదువు నేరిస్తే ఏబోతది?

"విద్యవలన నీకేం తెలుసురా రామూ!"అని గోపాలరావు మోచేతులు బల్లపయి నాని, వాని నడుమ తల యుంచి యోచించుచుండ కమలిని చేవాలు నోట ఉత్తరము కానవచ్చెను. దానిని చదువసాగెను.

"అయ్యా"

"ప్రేమ పోయి, అయ్యా కాడికి వచ్చెనా?"

"పెళ్ళు పోయిందా బాబు?"

"మూర్ఖుడా! ఊరుకో"

"అయ్యా! పదిదివములాయె రాత్రులు నింటికి మీ రాకయే నేనెరుగను. మీటింగులకు బోవుచుంటి నంటిరి. లోకోపకార కరములగు నుద్యమములు నిదురమాని చేయుచుంటి నంటిరి. మా చెలుల వలన నిజము నేర్తెతిని. నేనింట నుండుటనుగదా మీరు కల్లలు పలుకవలసివచ్చె. నేను పుట్టింటనున్న మీ స్వేచ్ఛకు నిర్బంధమును, అసత్యమును అవకాశమును కలుగకుండును. మీచే దినదినమును అసత్యమాడించుట కన్న మీ త్రోవకు అడ్డనుండకుండుటయే, పతిమేలు కోరిన సతికి కర్తవ్యం కాదా? నేనీ లేయి కన్నవారింటికి జనియెద, సంతసింపుడు. వెచ్చము గాక యేపాటి మిగిలియున్నను దయనుంచుడు."

ఉత్తరము ముగించి "నేనువస్తును" అని గోపాలరావు అనెను.

"అజేటిబాబూ, అలా కెలవిస్తావు?"

"పద్మ వస్తును!"

రాముడు అతి ప్రయత్నముచే నవ్వు ఆచుకొనెను. "గుణవతి, విద్యానిధి, వినయసంపన్నురాలు, నా చెడుబుద్ధికి తగినశాస్తి చేసినది."

"యేటి చేసినాను బాబూ?"

"పుట్టింటికి వెళ్ళిపోయినది! గాని నీకు తెలియకుండా యెలావెళ్ళిందిరా?"

రాముడు రెండడుగులు వెనకకు నడచి, "నాను తొంగున్నాను కావాల బాబూ! అలకి చేస్తే చెప్పాలున్ను కాని బాబు! ఆడదాయి చెప్పకుండా పుట్టినారింటికి ఎల్దానంటే లెంపలాయించి కూకోబెట్టాలి గాని, మొగోరిలాగ రాతలేటా, కోతిలా మప్పితే ఉద్యోగం పుట్టిదా బాబూ?"

"ఓరీ మూర్ఖుడా! భగవంతుని సృష్టిలో కెల్లా ఉత్కృష్టమయిన వస్తువు విద్య నేర్పిన స్త్రీ రత్నమే. శివుడు పార్వతికి సగందేహం పంచియిచ్చాడు. ఇంగ్లీషువాడు భార్యను బెటరీ హాఫ్ అన్నాడు. అనగా పెళ్ళాము మొగుని కన్నదొడ్డ దిఅన్న మాటబోధపడ్డాదా?"

"నాకేంబోదకాదుబాబూ!" రాముని కెవ్వు ఆయకొనుట అసాధ్యమగుచుండెను.

"నీ కూతురు బడికి వెళ్ళుచున్నది కదా! విద్యవలనన్ నీకే బోధపడుతుంది, ఆ మాట అలా వుండనియ్యి కాని, నువో, నేనో బయలుదేరి చంద్రవరం వెళ్ళాలి. నేను నాలుగు రోజులు దాకా పూరిమంచి కదలడమకు వీలు బడదు. నువ్వు తాతల నాటి నౌకరువి. వెళ్ళి కమలిని తీసుకురా. కమలినితో ఏమి చెప్పవలెనో తెలిసిందా?"

"యేటా, బాబూ, బాబు నా ఈపు పగలేసినాను. రండమ్మా అంతాను."

"దెబ్బలమాట మరచిపో. కొట్టినందుకు రెండు రూపాయలిస్తాను తీసుకోమరి. యెన్నడు ఆ పూసెత్తికు. కమలినితోగాని తెప్పిలారి అనబోయేవుసుమా!"

"అనను బాబూ"

"నువ్వు చెప్పవలసిన మాటలు చెప్పుతావిను "పంతులికి బుద్ధివచ్చింది. ఇక యెన్నడూ సొనులపాట వినరు. రాత్రులు ఇల్లుకదలరు. ఇది ఖరాయు తెలిసిందా? మిమ్ములను గొడ్డుమపట్టుకోని బతిమాలుకున్నానని చెప్పమన్నారు. దయతలచి ఆయన లోపములు బయలు పెట్టకు రెండు మూడు లోజులలో వెళ్ళిపోయి రమ్మనారు. మీగలేని రోజోయుగముగా గడుపుతున్నారు. నిపుణతగా చెప్పు, తెలిసిందా?"

"తెలిసింది, బాబూ"

"యేమని చెబుతావో నాతో ఒక మాటు చెప్పు."

రాముడు తలగోకుకొనుచు "యేటా, యేటా,అంతా నాకేంతెలదు బాబూ నానంతెనూ, అమ్మా! నా మాటిసుకోండి. కాలం గడిపివోస్తే, ఆడోరు యజమాని చెప్పినట్లా యిని పల్లకుండాలి. లేకుంటే మా పెద్దపంతులాగ్గా అయ్యగారు కూడా సానమ్మ నుంచుకుంటారు. మీ శెవులోమాట, పట్టంలోకి బంగారి బొమ్మలాంటి సానమ్మ వచ్చింది. మరి పంతులు మనసు మనసులో లేదు. ఆపైన మీసిత్తిం! అంతాను."

"దీరి వెధవా!" అని గోపాలరావు కోపముతో కసికి నుంచి లేచిపిలచెను.

ఊసవలె రాము వెలికెగసెను.

అంతట మందము కింది నుండి అమృత నిష్యందినియగు కలకల నగవు, కిరకం కణముల హృద్యారావమును వినవచ్చెను!

భారత మహిళా జాతీయ సమాఖ్య నాల్గవ మహాసభ

ఢిల్లీలో అక్టోబరు 12 15 తేదీలలో ప్రధాన చర్చనీయాంశాలు

భారత మహిళా జాతీయ సమాఖ్య నాల్గవ మహాసభ అక్టోబరు 12-15 తేదీలలో ఢిల్లీలో జరుగనున్నది. మూడవ మహాసభ కాశీలో 1959 లో జరిగిన నాటినుండి యిప్పటివరకు జరిగిన కృషిని; దేశంలో నేడు స్త్రీలకు యెదురవుతున్న సమస్యలను, భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ మహాసభలో చర్చిస్తారు. శ్రీమతి విజయలక్ష్మి పండిటిను ఈ మహాసభ ప్రారంభకురాలిగా ఆహ్వానించుతున్నారు.

ఈ మహాసభ కార్యక్రమం గురించి సమాఖ్య ఉపాధ్యక్షురాలు శ్రీమతి రేణూఖైకవ్ రిశ్రీమతి అరుణఆసఫ్అలీ, శ్రీమతి పద్మశేఖర్, శ్రీమతి నిరుపమాసేన్ గార్లు ఢిల్లీలో పత్రికా గోష్ఠి జరిపి మహాసభ ప్రధాన చర్చనీయాంశాలను తెలియజేశారు (పిట్టెంబరు 9).

స్త్రీలు-ఉద్యోగాలు. స్త్రీ -విద్య, స్త్రీలు-సాంఘిక హక్కులు ఈ మూడు సమస్యలపైన ఈ మహాసభలో ప్రధానంగా చర్చిస్తారు.

వివాహం, వారసత్వం, వరకట్ట నిషేధం మున్నగు చట్టాలు చేసుకున్నప్పటికీ అనేక హక్కులు, అవకాశాలు యిస్తున్నప్పటికీ వాటిని ఉపయోగించుకోలేక పోతున్నారు. దీనికి కారణం సేడు మనదేశంలో అత్యధిక సంఖ్యాక స్త్రీలు ఈ నాటికీ నిరక్షరాస్యులుగా ఉన్నారు. అనేక సాంఘిక కట్టుబాట్లకింద, ఆర్థిక అస్వతంత్రతకింద నున్నారు. అందుచేత ఈ చట్టాలను పూర్తిగా అమలుజరిపించుకోవాల్సిన విధంగా అమలుజరిపించుకోవాల్సిన విషయాన్ని మహాసభ చర్చిస్తుంది. అన్నిరంగాలలోను స్త్రీలకు, పురుషులతో బాటు సమాన హక్కులు సాధించడానికి, సాంఘిక నిరంకుశ కట్టుబాట్ల నుండి స్త్రీకి పూర్తి విముక్తి కల్గించడానికి మహాసభ తగు మార్గాలను అన్వేషించుతుంది.

స్త్రీలు - ఉద్యోగాలు

జాతికు మానవసంపద అంటే ఒక్క పురుషులే కారు. యిటువంటి అభిప్రాయం రాజ్యాంగ చట్టంలో నిర్వచించిన సమాన హక్కుల సూత్రాలకు విరుద్ధం. సమానపనికి సమానవేతనం యిస్తే విషయంలో నేడు చూంబకుతున్న వివక్షను ఈ మహాసభ ప్రతిఘటించుతుంది.

జీవనవ్యయం రోజురోజుకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో తమ తమ కుటుంబాలకు మరికొంత ఆదాయాలను సమకూర్చుకు నేందుకు స్త్రీలు ఉద్యోగాలు, పనులు చేసుకోవలసిన అవసరం కల్గుతూంది. అందుకుగాను స్త్రీలకు ఇంకా ఎక్కువగా వృత్తిశిక్షణాశాలలు, ఉద్యోగావకాశాలు, ఉద్యోగాలు పనులు చేస్తున్న పురుషులకల్గించవలసిన సౌకర్యాలు, సమానపనికి సమాన వేతనం మున్నగునవి కావాలి.

ఈఅతిపిధరలు,అధిక పన్నుల రోజుల్లో అందరికంటే ఎక్కువ బాధలకు వ్యవధులకు గురి అయ్యేది గృహిణి. అందుచేత ఈ అవసరపు భారాలకు వ్యతిరేకంగా స్త్రీలు మరింత పంథుటితంగా నడుస్తూ, పనిచేయాలి.

స్త్రీలకు ఉచిత విద్య

నేడు దేశంలో అత్యవసరంగా సాధించవలసింది స్త్రీ విద్య. దేశపునర్నిర్మాణక కర్తవ్యంలో స్త్రీజాతిమనంతకర్తవ్యాన్ని పూర్తిగా నిర్వహించాలంటే స్త్రీలనుఅజ్ఞానాంధకారంనుండి మూఢనమ్మకాలనుండి బైటికి తీసుకురావాలంటే స్త్రీలను విద్యావంతులుగా చేయడం అత్యంతావశ్యకం. ఇందుకుగాను విద్యాలయాల్లో స్త్రీలకు ఉచితంగా విద్యనందించడం అవసరపని భారత మహిళా జాతీయ సమాఖ్య భావించుతోంది. గ్రామాలలో ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయినులను నియమించాలి. మధ్యాహ్నం ఉచిత భోజనావకాశాలను కల్గించాలి. స్త్రీ విద్యకు ఈ నాటికీ ప్రతికూలంగా ఉన్న భావదృక్పథాన్ని, దుష్టసాంఘిక కట్టుబాట్లను ఛేదించాలి.

ఇవిగాక బైస్తవ వివాహచట్టాలను ముస్లిం వివాహ చట్టాలను క్రోడీకరించే సమస్యను మహాసభ చర్చించుతుంది. ఇప్పటికున్నట్టే క్రైస్తవ వివాహచట్టాల క్రోడీకరణ గురించి కొంత కృషి జరిగింది.

ప్రత్యేక సమావేశాలు

శాంతి, నిరాయుధీకరణ గురించి, స్త్రీ విద్య గురించి, సాంఘిక చట్టాల గురించి గృహిణుల సమస్య, స్త్రీలు ఉద్యోగాల సమస్యగురించి విడివిడిగా సమావేశాలు జరుగుతాయి.

వివిధ దేశాలనుండి సౌహార్ద ప్రతినిధులు

ప్రపంచ ప్రజాస్వామిక మహిళా సమాఖ్యనుండి, తూర్పుజర్మనీ, రష్యా, జకోస్లావేకియా, బల్గేరియా, పోలండ్, ఫ్రాన్స్, జపాన్, వియత్నాం, ఇండోనేషియా, బర్మా, లిబియా దేశాలనుండి మహాసభకు సౌహార్ద ప్రతినిధులను ఆహ్వానించడం జరిగింది.

యూనివర్సిటీలు జాతీయ సమైక్యత కోసం కృషి చేయాలని పూనా యూనివర్సిటీ స్నాతకోపన్యాసమిచ్చిన డాక్టర్ సుబ్బరాయన్ ఉద్ఘాటించారు.

తెల్లజాతి నిరంకుశత్వంక్రింద అవమానాల పాలవుతున్న ఆఫ్రికాజాతి మహిళలు

వర్ణవివక్షణకు వ్యతిరేకంగా పోరాడుతున్న గాథ

పుట్టిన రోజులగాయతు చనిపోయే రోజు వరకు ఆఫ్రికాజాతి స్త్రీలను వెన్నాడేది తెలుపు, నలుపు రంగు వివక్షణ. పట్టణాల్లోగాని, పల్లెల్లోగాని ఎక్కడైనా సరే ఈ రంగు వివక్షణ తప్పటంలేదు. దక్షిణాఫ్రికాలో ఇదొక ప్రేరుగువ్యాధిలా వ్యాపించి ఉంది. దక్షిణాఫ్రికాలో ప్రభుత్వానికి తెల్లజాతి ఆధిపత్యాన్ని కొనసాగించడం తప్ప ఇక వేరేవిధానాలంటూ ఏమీలేవు నల్లజాతి స్త్రీ ఎక్కడ నివసించాలి? ఆమె జీవితం, ఆమె భర్త జీవితం, ఆదిభగా ఆమె బ్రదుకు, కుటుంబ జీవనం, ఆరోగ్యం అన్నీ పౌర సత్వ చట్టం నిర్ణయిస్తుంది అంతేకాదు పిల్లల విద్య కూడా ఈ చట్టమే నిర్ణయిస్తుంది అంతేకాదు ఆమెవివాహంకూడాఆమె యిష్టప్రకారం జరగకూడదు. ఉదాహరణకు తమజాతి పురుషులనే తప్ప ఇతర జాతుల పురుషులను ఆఫ్రికా స్త్రీ వివాహమాడకూడదు.

ఆ మెచివరకు మరణిస్తే ఆమెను ఎక్కడపాతిపెట్టేదీకూడా ప్రభుత్వ చట్టమే నిర్ణయిస్తుంది. ఈ విధంగా ఈ జాతి వివక్షణ ఆఫ్రికా ప్రజల, స్త్రీల జీవితాలను ఒక నరకంగా తయారు చేస్తూంది.

తెల్లజాతి వ్యవసాయ క్షేత్రాలలో ఆఫ్రికా స్త్రీలు ఆకలితో మాడుతూ తిన్న వెతికి పతనం సంభవించుచూంది తెల్లజాతి నల్లజాతి మధ్య ఎట్టి సంబంధాలు ఏర్పడకుండా అనీతి నిరోధక చట్టాన్ని చేశారు. కాని ఎవరైతే ఈ చట్టాన్ని చేశారో, వారే మొదట ఉల్లంఘించే వారుగా తయారయ్యారు. ఈ సందర్భంలో కూడా నల్లజాతి స్త్రీ, తెల్లజాతి పురుషునికి దాసోహం అనాలి. నల్లజాతి స్త్రీలను తెల్లజాతి పురుషులు బలాత్కరించవచ్చు. ఆమె యిష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా పిల్లలను కనవచ్చు. ఇట్టి సందర్భంలో అనీతి నిరోధక చట్టం తెల్లజాతి వారికి ఎట్టి అడ్డంకు కల్గించదు. శిక్షించదు. తెల్లజాతి భూస్వాముల పొలాల్లో పనిచేసే నల్లజాతి స్త్రీల, క్రమశిక్షణ వారి మానాన్ని కూడా హరించుతున్నాదిక్కు మొక్కులేదు.

స్త్రీలకు అన్నిటికంటె విలువైన, పవిత్రమైన బలం నాశనం చేయబడిన తరువాత, ఇక అభిమానం, నిజాయితీ కల్గిన ఏ స్త్రీ జీవించగలదు? ఆమెకు పుట్టినబిడ్డలు కాని, ఆమె మనుమలు

(మిగతా 4వ పేజీలో)

మదామే మేరీలెవిలి

(దక్షిణాఫ్రికా మహిళాసంఘ నాయకురాలు)

తిక్కు పడితాలకు పనిచేస్తున్నారు. పురుషులను బక్కమ్మడిగా అణచివేసినకైకైర్లలో పెట్టడంవలన ఆఫ్రికా స్త్రీలు, యువతులు దక్షిణాఫ్రికాలోని అనేక ప్రాంతాల్లో వ్యసనపరులుగా ఉండవలసి వస్తున్నది. ఇందువలన అతిభయంకర

సంఘమంతా దద్దరిల్లేట్టు పూర్ణమ్మ నవ్విన నవ్వు!

ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క కన్నీటిచుక్కతో చెక్కిన అప్పారాయ మహాకవి రచన

మేలిమి బంగరు మొలతిల్లారా!
కలువలకన్నుల కన్నెల్లారా!
తెల్లులు నన్నా పిల్లల్లారా!
విన్నారమ్మా ఈ కథను
ఆటల పాటల తేటికలారా!
కమ్మనిమాటల కొమ్మల్లారా!
అమ్మలగన్నా అమ్మల్లారా!
విన్నారమ్మా మీరికథను.

పై రెండు పాటలు అప్పారాయ కవి పద్య కథానిక 'పూర్ణమ్మ' లోనివి. ఆడపిల్లలకోసం రాయబడినది. రాళ్ళను

విశాఖ, శ్రీకాకుళంజిల్లాల్లో సర్వే సెటిల్ మెంట్ లోపాలు

రెవిన్యూ మంత్రికి రైతుసంఘ నాయకులు శ్రీ గోవిందరావు పభృతుల నివేదన

అనకాపల్లి, సెప్టెంబరు 23

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు ఇటీవల అనకాపల్లికి వచ్చిన సందర్భంలో వారికి మున్సిపాలిటీ వారు సన్మానపత్రం సమర్పించారు. మున్సిపల్ ఆఫీసులో రెవెన్యూ సెటిల్ మెంటు ఆఫీసర్లు, రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశం జరిగింది.

పై సమావేశములో ప్రజాప్రతినిధులు సెటిల్ మెంటు సర్వేలోని అవకతవకలు, ఇరిగేషను మరమ్మత్తుల చిరకాల ఉపేక్ష, ఆక్రమణలు తీసివేసేటప్పటి తొలగింపు వర్తకంపై దాడిచేయుట వగైరా విషయములన్ని ఉదాహరణలతో వివరించారు. చాలామంది పిటీకి సంబంధించి పిటీషనులు ఇచ్చారు.

శాసనసభ్యులు శ్రీ కె. గోవిందరావుగారు పై విషయాలన్నీ వివరించి ఎన్నో ఉదాహరణలు ఇవ్వడమే గాకుండా, కిస్తు వసూలులో జరిగే అసంబద్ధ విధానాలను, క్రొత్తపన్నుల వల్లవచ్చే ఇబ్బందులను వివరించారు. సర్వే సెటిల్ మెంటులో పోరంబోకులకాలవలు, చెరువులను పంట భూములుగా ఎలా సమోదు చేయబడినయన్నవో ఉదాహరణలు ఇచ్చారు. ఒకభూమి మరొకరి పేరున్న విస్తీర్ణములో వివరితమైన తేడాలు ఎలా సమోదు చేయబడినవోకూడా తెలిపారు. ఇలాంటివి చేలకొలది యున్నాయని, సర్వే సెటిల్ మెంటు జరిగినవి శుద్ధ డబ్బు దండుగ అవకతవకలు కొన్నిటిలోనైనా, రైతులకు ఇబ్బంది కల్గించేదిగాను ఉన్నాయని, అందుచేత వీటిని పరిశీలించి సరిదిద్దుటకు మరో సర్వే సెటిల్ మెంటు బాగా అనుభవంగల స్టాఫ్‌ను వేసి చేయించాలని కోరారు. ఇరిగేషను మరమ్మత్తులు జమీందారులు స్వాధీనం అయినప్పటి నుండి ఇప్పటివరకు జరగలేదని, అందుచే పంటలుపోయి కష్టపు కాటకాలు ఏర్పడుతున్నాయని అన్నారు. తరువాత, పార్లమెంటు సభ్యుడు శ్రీ మిక్సుల సూర్యనారాయణ, చోడవరం శాసనసభ్యుడు శ్రీ ఇలపర్తి సత్యనారాయణ, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తంగేటి తాతమ్మరాజు, వ్యవసాయదారుల సంఘ నాయకులు శ్రీ కొణతాల రామనాయుడుగార్లు కూడా వారి వారి ప్రాంతాలలో సర్వే సెటిల్ మెంటులోని అవకతవకలు వివరించారు.

తిరువాత మున్సిపాలిటీవారి సన్మానపత్రంతో అనకాపల్లిలో ముసలుకోర్టు యొక్క అవసరాన్ని, సర్వే సెటిల్ మెంటులోని అవకతవకల్ని, ఇరిగేషన్ మరమ్మత్తు అలక్ష్యాన్ని, వివరించారు. అనకాపల్లి (గాందుంట్రంకరోడ్డు నిర్మాణానికిముందుకి కాలవ పథకాలకు ప్రభుత్వం అప్పు మంజూరుచేసి పట్టణ పారిశుద్ధ్యానికి సహాయపడాలని కోరారు.

మంత్రి సమాధానం చెబుతూ, తన శాఖకు సంబంధించినంతవరకు చేయుటకు ప్రయత్నిస్తానని, ఇతరశాఖల మంత్రులకు సిఫార్సులు చేస్తానని, ఆదాయం పెంచుటకు ఈ మున్సిపాలిటీ ప్రయత్నం చేసుకోవాలని కోరారు.

(వి. వి.)

పర్చూరు ఆర్.ఎస్.ఎస్. గూండా చర్యలు

పట్టణంలో అశాంతి

పర్చూరు, సెప్టెంబరు 20

పరంగల్లుజిల్లా పర్చూరు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు తమ సంస్థలో చేరలేదని ఆర్. ఎస్. ఎస్. వారు కక్షబూని, వారిపై గుండా చర్యలకు దిగారు.

ఆర్. ఎస్. ఎస్. వారు కొంతకాలంగా మునిసిపల్ పార్కును సాధన పరమయిగాని అక్కడ శిక్షణ ఇస్తూ, లోపలికి విద్యార్థులను ఎవరినీ రానీయడం లేదు. ఈ నెల 13 వ తేదీ సాయంకాలం మధుసూదనరావు అనే విద్యార్థి ఆ పార్కులోపలికి వెళ్ళగా, బయటికి వెళ్ళిపొమ్మన్నారు. పార్కు అందరి సొత్తు కదా అని ప్రశ్నించగా, శిక్షణ పొందుతున్న వారంతా అతని మీద పడి కొట్టారు. మరునాడు ఆ విద్యార్థి హెడ్మాస్టరుకు రిపోర్టు చేశాడు. హెడ్మాస్టరు ఆర్. యస్. యస్. వారిని పిలిపించి మందలించారు. మరునాడు మోహన్ రెడ్డి అనే మరో విద్యార్థి మార్కెట్‌కు వెళ్ళి, పుస్తకం ఖరీదు చేస్తుండగా, ఆర్. యస్. యస్. వారు కక్షబూని కొట్టారు.

ఆర్. యస్. యస్. వారికి జన సంఘంవారు కూడా తోడైనారు. వీరు విద్యార్థులను ఒంటరిగా దారులలో పట్టుకొని కొడుతున్నారు. విద్యార్థుల నివాస గృహాలపైన దాడి చేస్తున్నారు. గృహ యజమానులను కూడా కొడుతున్నారు. పట్టణంలో అశాంతి ప్రబలింది. పోలీసు బందోబస్తు ఏర్పాటు జేసినా, పరిస్థితి కుదుటపడలేదు.

ఖమ్మం సహకార మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

ఖమ్మం, సెప్టెంబరు, 20

ఖమ్మం కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ సాధారణ మహాసభయీ నెల 28 వ తేదీ ఖమ్మం కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో జరుపనిశ్చయించారు. భాగీ అయిన స్థానాలకు సొసైటీ సభ్యులుగా నలుగురిని, వ్యక్తిగత సభ్యులనుండి ఒకరిని, సంఘ అధ్యక్షుని యీ మహాసభలో ఎన్నుకొంటారు. సొసైటీ సభ్యులుగా ఎదులాపురంనుంచి శ్రీ వెంపటి రామకోటయ్య, కమలాపురంనుండి శ్రీ వనం సీతారామరావు, పాపటపల్లి నుంచి శ్రీ మహమ్మద్ రజవ ఆలీ, ఖమ్మం అర్బన్ బ్యాంకు తరుపున ప్రతినిధిగా శ్రీ జి. రాఘవయ్య, వ్యక్తిగత సభ్యుల తరుపున శ్రీ రాయల వీరయ్య; సొసైటీ అధ్యక్షుడు నానానికి గోకినేపల్లి సొసైటీ ప్రతినిధిగా శ్రీ రావిళ్ళ సత్యనారాయణగార్లు నామినేషన్లు దాఖలుచేశారు. అవి సరిగా నేవున్నట్లు ప్రకటించబడింది. వేరే నామినేషను పత్రాలు రానందున వీరంతా పోటీలేకుండా ఎన్నికైనట్లు భావించబడుతున్నది. (వి. వి.)

సభలు - సమావేశాలు

పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం 1962 సెప్టెంబరు 27, 28, 29 తేదీలలో ఏలూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో జరుగుతుంది. సమావేశం 27 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది.

* * *

మహాకవి శ్రీ గురజాడ అప్పారావు శతజయంత్యుత్సవం సెప్టెంబరు 30వ తారీఖు మధ్యాహ్నం 2-30 గంటలకు కాళహస్తిలో శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులగారి అధ్యక్షతను జరుగుతుంది. ఈ సభలో శ్రీగుంటూరు శేషేంద్రశర్మ, శ్రీ తిరుమల రామచంద్ర, శ్రీ కె. వి. రమణారెడ్డి, తదితరులు పుష్పస్రక్కిస్తారు.

'ఆర్థిక ప్రయోజకత్వం గల కవిత కలకాలం నిలువలేదు'

అనంతపురం పౌర సన్మాన సభలో మహాకవి శ్రీ పట్టపర్తి అభిభాషణ

అనంతపురం, సెప్టెంబరు 20

"కవిత్వం కేవలం ఆర్థిక ప్రయోజకత్వం కోసరమే వ్రాస్తే కలకాలం నిలువలేదు. కవి సాత్వికమైన ప్రయోజనం కోసరమే కవిత్వము వ్రాసినప్పుడు కలకాలం నిలువగలదు. అటువంటి గ్రంథాలే యిప్పుడున్న రామాయణ, భారత, భాగవతాలు. కవి కూడా స్వార్థంలేకుండా కవిత్వము వ్రాయలేడు. అస్వార్థం సాత్వికమైనదిగాను, సంస్కారము, సంస్కృతి కలిగించేదిగాను వున్నప్పుడే ఆత్మీయతను పొందగల్గుతాడు" అని 'మహాకవి' 'సరస్వతి పుత్ర' శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు అనంతపురం మున్సిపల్ కౌన్సిల్ జరిపిన పౌర సన్మానానికి జవాబిస్తూ పేర్కొన్నారు.

ఈ నెల 17 న శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూలు ఆవరణములో ఈ కవి సన్మానం జరిగింది.

కవి సన్మానం జరిగిన వెంటనే, ఇది వరకు మాధ్యమిక పాఠశాలగా వుండి ఇప్పుడు హైస్కూలుగా మారుతున్న శ్రీ పొట్టి శ్రీరాములు స్కూలుకు రిక్రైడ్డి టీచరు శ్రీ నాగసముద్రం వెంకోబరావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ పొట్టి శ్రీరాములు హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ పి. పంజుండయ్యగారు స్వాగతం చెప్పారు. మునిసిపల్ చైర్మన్ శ్రీ భూపాటి నరసింహులు శెట్టిగారు మాట్లాడుతూ స్వరాజ్యము వచ్చిన తర్వాత మన ప్రభుత్వము కవులకు ఒక ఆస్థాన పీఠం యేర్పరచి సన్మానించిందని, ఆ సంప్రదాయంలోనే ప్రసిద్ధిపొందిన ఒక మహాకవిని సన్మానించుటకు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించిందనీ చెప్పారు. శ్రీ నారాయణాచార్యులుగారి గుణగణాలను ప్రస్తుతిస్తూ సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ నారాయణాచార్యులు గారు సన్మానపత్రానికి ఇలా సమాధానం చెప్పారు:

"నా అర్హతకంటె నా మీదవున్న సానుభూతితో ఈ సన్మానం చేస్తున్నారు. ఇంతవరకు అధికారులకే అందుతూవున్న ఈ గౌరవము కవులకు అందజేయడం అపూర్వం. ఆ విధంగా మీ రసికతను, విజ్ఞానాన్ని వ్యక్తం చేసుకున్నందుకు సంతోషము. సమకాలంలో కళాకారులు గౌరవం పొందడం అరుదు. సమకాలములో కవి స్వేచ్ఛగా, స్పష్టంగా కవిత్వము చెప్పితే రాగద్వేషాలకు గురి అవుతాడు. విమర్శ చేయబడుతాడు. చనిపోయిన తర్వాతనే అతనికి తగిలిన కడతారు. సమకాలంలోని మీ సన్మానానికి కృతజ్ఞుడను !!"

తర్వాత పాఠశాల హైస్కూలు తరగతులకు రిక్రైడ్డి టీచర శ్రీ నాగసముద్రం వెంకోబరావుగారిని ప్రసంగ భోత్సవం జరుపమని ఆహ్వానిస్తూ, ఇది వరకు మంత్రులకు మాత్రమే ఈ కార్యక్రమం పుండేదనీ, కాని ఈ నాడు అనేకమందికి గురువైన శ్రీ వెంకోబరావు గారు దీనికి ప్రారంభోత్సవం చేయుటలో ప్రత్యేకత వుందని మున్సిపల్ చైర్మన్ అన్నారు.

శ్రీ వెంకోబరావుగారు ప్రారంభోత్సవం చేసినతర్వాత మాట్లాడుతూ అనేకమంది తమవద్ద చదువుకున్నందువల్ల అభిమానంతో తమకీ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలిపారు.

విద్వాన్ శ్రీ మాణ్డల వెంకటరామశాస్త్రిగారు పుట్టపర్తివారికి స్వాగత సన్మాన పద్యములు చదివారు.

తర్వాత మునిసిపల్ కమిషనరు మాట్లాడుతూ ఒక మహాకవికి సన్మానం చేసినందుకు తాము గర్వపడుతున్నామనీ, అట్లనే శ్రీ డి. యస్. రెడ్డి, శ్రీ నిలం సంజీవరెడ్డి వంటి వున్నతులకు గురువైన శ్రీ వెంకోబరావుగారిచే ఈ హైస్కూలుకు ప్రారంభోత్సవము జరగడము ఆదర్శాయమని అన్నారు.

పాఠశాల సారస్వత సంఘం తరపున వైస్ చైర్మన్ శ్రీ శేషాద్రిగారు, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులగారిని సన్మానించిన తదుపరి శ్రీ పుట్టపర్తి యిలా ప్రసంగించారు.

పుట్టపర్తి ప్రసంగం

"సాంఘిక ప్రమోజనం కోసరం కూడా ఒక సాధనంగా కవిత్వాన్ని, కళలను ఉపయోగించి సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకరావడం కోసరం బౌద్ధ యుగములో జాతికి కళలనేవి ప్రయోజనాత్మకంగావుపయోగపడినాయి.

"దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అని నిజప్రజలవుకున్న జాతిని శ్రీ గురజాడ అప్పారావు మేల్కొల్పినారు.

పూర్వం కొందరు రాజులు కవులను సన్మానించినారు. కాని వారు రాజకీయదృష్టితోనే సన్మానింపగలిగినారు. కృష్ణదేవరాయలు అల్లసాని పెద్దన్నకు గండపెండేరం తొడిగినారంటే రాజకీయప్రయోజనంకూడావుంది. అల్లసాని పెద్దన యుద్ధవీరుడు. ఒకానొక యుద్ధములో రాయలుకు తోడ్పడినాడు. అంతేకాక తన ఆముక్త మంత్రిమ్యుడయిన మహాపాత్రి తిమ్మరుసుకు పెద్దనబంధువు అవుతాడు. అందువల్లనే పెద్దనకు గండపెండేరం దక్కింది. ఆనిస్టులాలలో ముక్కు తిమ్మనాదికవులు పెద్దనకు తీసిపోయే వారు కారు. రాజులుకూడా స్వార్థము, అభిమానాలు వుంటాయనే సంగతి మరచిపోకూడదు.

నేను, ఒకరి యిష్టానిష్టాలకోసరం కవిత్వం వ్రాయడంలేదు. కవి అయినా, కళాకారుడైనా స్వేచ్ఛగా బ్రతికి స్వతంత్రంగా వ్రాసి సందేశం ఇవ్వాలని నా కోరిక. దారిద్ర్యాన్నైనా నేను భరిస్తున్నాగాని, ఆ స్వతంత్రుడుగా మాత్రం బ్రతుకుతాను.

పూర్వం అక్బరు చక్రవర్తి తాన్‌సేన్‌ను పిలచి, ఏమయ్యా నీవు పాడితే రంజకంగా వుండదు హరిదాసుపాడితే ఆనందానుభూతి కలుగుతుంది అని ప్రశ్నించాడట. తాన్‌సేన్ జవాబు చెప్పకూడదు, నేను మీరుపాడమన్నప్పుడు మీకోసం పాడుతాను. హరిదాసు తన ఆత్మానందంకోసం, ఉల్లాసంకోసం ఇనుపచప్పిళ్ళను పాడుతాడు. అంతే భేదం అన్నాడట.

కొందరు అడుగుతూ వుంటారు. దీన్ని గురించి వ్రాసున్నావని పురాణ సంబంధమైన వస్తువుగంగా వుంటే ఈపరిస్థితి నేవారు రున్నారు. పేర నారినిగురించి వ్రాస్తే వెంట నే ఎర్రరంగు పూస్తారు. నీకర్థదారు కావ్యరసమును గురించికాక కావ్యధర్మమును గురించి అడుగడంలేదు. ఏరితిగా చెప్పుతున్నాడు? ఎట్లా చెప్తున్నాడు? తప్పు స్పందిస్తే చేయుటలేదా లేదా అనే దృష్టితో కళాత్మాన్ని చేయడం లేదు. కవిపైంది సుందరంగా చెప్పినాడా లేదా అనేది చూడవలెను. అంతేకాదు. కావ్యం సత్యదృష్టితో చూడవుడదు. కావ్యంలో సత్యం వుండదు. సౌందర్యం వుంటుంది. సౌందర్య దృష్టితో కావ్య పరిశీలన చేయవలెను.

స్వతంత్రం రాకముందు అనేక మంది కళాకారులు దేశంకోసరం పాటుపడినారు. పద్యాలతో, పాటలతో పడిచేలగుండిని కదన రంగములోనికి ఉరికింపేటట్లు చేసినారు. వారంతా యిప్పుడు తెరమరుగున పడిపోయినారు. డబుల్ ఖద్దరుదారులు అనేకమంది ముందుకువచ్చి నాయకులుగా చలామణీ అవుతున్నారు.

కవి ప్రజలకోసం కవిత్వం వ్రాస్తున్నాడు. ప్రజలు కవిని పోషిస్తున్నారు. వాడు నీకోసరం, నీడు వారికోసం బ్రతుకడమనేది అనాదిగా నస్తూనే వున్నది.

కళాకారుడు అందరిని మెప్పించేటట్లు కళను సృష్టించలేడు. నాకు వ్యాపారం అర్థముకాదు, చిత్రలేఖనం తెలియదు. ఒక కళను అర్థము చేసుకోవాలంటే కొన్ని జీవ ధర్మాలను అర్థము చేసుకొన్న తర్వాతనే కళను ఆస్వాదించడానికి ప్రయత్నించేయాలి.

దేశంలో దురాశ ప్రబలి దుర్భిక్ష యేర్పడుతున్నది. యంత్రయుగం వస్తూనున్నది. ఒకటి రెండు దశాబ్దములలో గొప్పమార్పు వస్తుంది. ప్రతివాడు బాగుపడేందుకు ఈ ఉద్యమం సాగుతుంది. కళాకారులు ఈ మార్పుకోసం మాలను సమర్పిస్తున్నారు. ఉన్నతిని పొందుతున్నారు. రాజులుపోయినారు. ప్రజలే కళాకారులను పోషించే కాలం వస్తున్నది." అని ముగించారు.

పెమ్మరాండ లక్ష్మీ, కవితా మండవ కావ్యగానము చేశారు. వైస్ చైర్మన్ శ్రీ మూలి పాటి జనార్దనశాస్త్రిగారు వందన సమర్పణచేశారు. మరుసటిరోజు శ్రీనివాస ప్రబంధ కావ్యగానం జరిగింది. (వి. వి.)

మహాకవి గురజాడ శ్రీ పాత్రలు

(3 వ పేజీ తరువాయి)

భర్తపేరేవ్యామోహంలో పడుతున్నాడని చెల్లెల ద్వారా వింటుంది. యింటికి ఆలస్యంగా రావడానికి కారణం ఏమిటని అడిగితే మీ టింగురుకు పెడుతున్నానని లోకోపకారకములగు ఉద్యమాల్లో నిదురమాని పాటుపడుతున్నానని బొంకుతాడు. అందుచేత తగిన గుణపాఠం చెప్పాలని, నాకరుగారుతో ఆలోచించి చక్కని ఎత్తుగడ వేస్తుంది. ఒకనాడు వేశ్యయింట ఆమె పాటకు ఆటకు పరశుడైన భర్త బాగాపొద్దుపోయి యింటికి వస్తాడు. కమలిని కనపడదు. నాకరు రాముడు అలిగిపుట్టింటికి వెళ్ళిపోయి ఉండవచ్చునంటాడు. తన ప్రవర్తన కరు భార్య అలిగి పుట్టింటికి వెళ్ళిపోయిందనడంతోనే భర్త కళ్ళు తెరుస్తాడు. భార్యవలన తన ప్రవర్తన అందరికీ వెల్లడవుతుంది. తనగౌరవం పోతుంది. గృహచ్ఛిద్ర మంపర్యదుతుంది. పరిస్థితి ఈ విధంగా విమర్శించినట్లు భర్తచే అనిపించడమే కమలిని వేసిన ఎత్తుగడ. భర్త పశ్చాత్తాపంతో నాకరును పుట్టింటికి పంపడానికి సమకట్టడంతో ఆమె ఎత్తుగడ ఫలించింది. మంచంక్రిందదాగివున్న కమలిని "అమ్మతనివ్వందినియగు కలకలగవుతో కరకంకణముల హృద్యారావము"తో వెలుపలికివచ్చి భర్తకు పాఠకులుకు కూడా సంభ్రమాశ్చర్యాలు కల్గిస్తుంది.

భర్త చెడునడతలకు దారితీస్తే ఒక నాటి పతివ్రత సుమతివలె, అందుకు ఉపకరణం అవదు తులసికలె భర్తను కాపాడుకోవడమేకాక, అతని చెడు నడతను ఎదుర్కొనకుండా కూడా చేయదు. లేదా నిస్సహాయ స్థితిలో దుఃఖిస్తూ కూచోదు. చక్కని గుణపాఠం నేర్పుతుంది. ఈ నాటకంలో అప్పారావుగారు స్త్రీలు తమ స్థితికి విచారించుతూ కూచోకుండా, సమాజంలో ఉన్న చెడుగును, కడకు తమ భర్తలలో ఉండే చెడుగును సైతం ఎదుర్కొని ప్రతిఘటించాలనీ, సరియైన దోవకు తీసుకురావడానికి ప్రయత్నించాలనీ ప్రబోధించుతారు. కమలిని పాత్రలో, తమ హక్కులకు పోరాడే ఆధునిక మహిళలను సాక్షాత్కరింపజేస్తారు.

— హితైషి.

ఆఫ్రికా మహిళ

(3 వ పేజీ తరువాయి)

కాని నల్లజాతి పురుషునికి పుట్టిన తేడనిచెప్పి ప్రభుత్వం ఏక్షణంలోనైనా వారిని తల్లినుండి విడదీయవచ్చు. వారు నల్లగా ఉండకుండా వారి రంగు కొంచం నలుపు విరిగికొంత తామనతాయగా ఉంటే చాలు. వీరు తెల్లవారికి పుట్టిన జాతితాలూ చేస్తారు. తల్లి పిల్లలను వేరుచేస్తారు. ఒక తల్లి కడుపున పుట్టిన అన్నదమ్ములకు అక్కచెల్లెళ్ళకు కూడా ఇటువంటి దుర్గతి తప్పదు.

దక్షిణాఫ్రికాలోని స్త్రీల జీవితం ఇంత ఘోరమైన స్థితిలో ఉంది. వారు రెండు రంగాలలో పోరాడవలసిఉంది. మొత్తం స్త్రీలు, పురుషులు తెల్ల నిరంకుశ పాలనమండి బానిసత్వంనుండి విముక్తి పొందవలసి ఉంది. వర్ణ వివక్షణకు వ్యతిరేకంగా పోరాడవలసి ఉంది. అంతేకాక నల్లజాతి స్త్రీలపై తెల్లజాతివారు చేసే అమానవీయాలకు బంగ్లాత్కారాలకు, అత్యాచారాలకు, వ్యతిరేకంగా పోరాడవలసివుంది.

పూర్ణమ్మ కథ

(3 వ పేజీ తరువాయి)

చాచుకున్న ముసలివానికి ముడి వేస్తారు.

"ఆమనిరాగా దుర్గకొలనులో
కలకలనవ్వెన తామరలు;
ఆమనిరాగా దుర్గవనములో
కిలకిల పలికెను కీరములు.
"కాని పూర్ణమ్మ ఎలాగవుంది?"

ముద్దునగవులు మురి పెంపులుమరి
పెనిమిటి గాంచిన నిముసమున
బొమను కిన్నియలు కిమలమ్మును
కిన్నుల గ్రమ్మెను కన్నీళ్ళు"

కొన్నాళ్ళకు భర్త తీసుకు వెళ్ళడానికి వచ్చాడు. పూర్ణమ్మను సాగనంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పూర్ణమ్మకూడా సిద్ధపడింది.

భర్త ఇంటికిమాత్రం కాదు - ఇంకో చోటుకు—

"పెద్దల కప్పుడు మొక్కును
పూర్ణమ్మ
తల్లి తండ్రి దీవించి"

కాపురం లోనైనా తనబతుకు బద్దలు కొనినతల్లి దండ్రులు దీవించేరు!

"పేదెంటూరు పట్కు వన కన్యను
పుత్తడిబొమ్మ పూర్ణమ్మ!"

హిందూ సంప్రదాయంతో దద్దుర్లు వలసిన నవ్య నవ్వింది. పూర్ణమ్మ పెలవ్వుతుది పెలవ్వు - తీసుకుంటుంది.

"వలుగుమ్ము కూయని నవ్వే వేళల
నా చేతుల తిరి తిలవండి
మీనా కన్నచిన్నల నోట తేనె
ప్రేమను నా పేర్కొండి,"

ఒక్కర్తే పూర్ణమ్మకాదు. బంధువులందరితో పాటు పాఠకులుకూడా బలబల కన్నీరు కారుతారు. తల్లిమాడా-

"కాసుకు లోనైన అల్లుని తలదుకు
ఆనందించెను అయ్యోకడే"

పూర్ణమ్మ దుర్గపూజకు వెళ్ళిపోయింది.

"ఆపులు పెన్నులు మందల దేరెను
పిట్టలు చెట్టను గూయిమూడెన్,
మింటను మిక్కిలు మోయును
పొడమెను

పూర్ణమ్మ యింటికి రాదాయె.
నీకటి నిండెను కొండల కోనల
మేరకు మెకములు మెసలకమానె"

కాని పూర్ణమ్మ యింటికి తిరిగి రాలేదు. పూర్ణమ్మ ఏమయిపోయింది?

"కన్నుల కాంతులు కలకల చేరెను
మేనియ చేరెను మేనిపసల్
హంసల చేరెను నడకలో చెడగులు
గుర్తను చేరెను పూర్ణమ్మ"

ఈ కన్నీటి కథ సమాప్తమయింది.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 24

విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసు నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకుధరలు. (ఒక క్వింటాల్: 100కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

నంబర్లు.	విజయవాడ	45-06
,,	కాకినాడ	43-09
అక్కుళ్ళు:	విజయవాడ	37-69
,,	తాడేపల్లిగూడెం	36-84
,,	కాకినాడ	37-98
,,	ఆముదాలవలస	39-00
సన్నకర్రకాటుకలు:		
	తాడేపల్లిగూడెం	40-13
సన్నాలు:	ఆముదాలవలస	40-33
ముతగొలుకులు:	నెల్లూరు	43-50

మిల్లు బియ్యం

సన్నాలు	విజయవాడ	64-00
,,	ఆముదాలవలస	64-89
అక్కుళ్ళు:	విజయవాడ	58-81
	తాడేపల్లిగూడెం	60-81
,,	కాకినాడ	57-42
,,	ఆముదాలవలస	60-38
సన్నకర్రకాటుకలు:		
,,	తాడేపల్లిగూడెం	65-54
నంబర్లు	కాకినాడ కిచిడి	70-66
,,	చిత్తూరు	77-78
మొలగొలుకులు:	నెల్లూరు	71-00

వేరుశనగ

కాయలు	విజయవాడ	62-50
,,	నంద్యాల	66-25
,,	విజయనగరం	55-81
పప్పు	విజయవాడ	84-75
,,	నంద్యాల	87-50
,,	ఆదోని	89-00
,,	విజయనగరం	86-67
నూనె	విజయవాడ	191-00
,,	నంద్యాల	172-50
,,	ఆదోని	177-50
,,	విజయనగరం	177-78

అపరాలు

కందులు:	విజయవాడ	51-00
,,	గుంటూరు	54-00
,,	ఆముదాలవలస	47-85
మినుములు:	విజయవాడ	78-00
,,	గుంటూరు	91-00
,,	ఆముదాలవలస	72-03
పెసలు:	విజయవాడ	44-00
,,	గుంటూరు	43-00
,,	ఆముదాలవలస	50-58
శనగలు:	విజయవాడ	45-00

బెల్లం

మొదటిరకం,	అనకాపల్లి	68-10
మూడవరకం	అనకాపల్లి	64-40
మొదటిరకం,	చిత్తూరు	62-66
మూడవరకం	,,	55-84

జీడిపప్పు

కేటపాలెంలో:		
	అమెరికన్‌రకం	477-27
,,	దేశవాళి	422-78
,,	బద్దలు	410-00
,,	ముక్కలు	318-18

మిర్చి

దేశవాళి	గుంటూరులో:	240-00
సం. 2 రకం	,,	220-00
వర్జి రకం	,,	235-00

నెయ్యి

	గుంటూరులో	600-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు రు	148-87
	కాన్పూరు	149-94
కడపలో:	కొమ్ములు రు	155-00
	దుంపలు	145-00

జనపనార

ఆముదాలవలస:	మొదటిరకం:	56-32
,,	రెండవ రకం	53-33
,,	మూడవ రకం	48-66
విజయనగరం	మొదటి రకం	61-62
,,	రెండవరకం	56-27
,,	మూడవ రకం	50-93

కొబ్బరికాయలు

1,000 కి	కొత్తవి:	పాతవి:
కాకినాడ	145-00	190-00
పాలకొల్లు	150-00	185-00
విజయవాడ	180-00	220-00

శ్రీ జగ్జీవన్ రామ్‌కు విశాఖ కార్మిక సంఘాల వినతులు

విశాఖపట్నం, సెప్టెంబరు 21

కేంద్రప్రభుత్వ రవాణా, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జగ్జీవన్ రాం ఇక్కడ జరుపతలపెట్టిన సందర్భంలో 15 వ తేదీ రాత్రి కొన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు వారిని విడివిడిగా కలిసి వినతులు సమర్పించారు.

విశాఖ పోర్టు గుమాస్తాల సంఘం తరఫున అధ్యక్షులు శ్రీ నిష్ఠల సోమయాజులు ఎం. ఎల్. సి. రాసిన వినతిపత్రం సమర్పిస్తూ జీజీభాయి కమిటీ, రెండవ జీతాలకమీషన్‌ల స్కేళ్ళను పోర్టు వుద్యోగులకు వర్తింపచేయడంలో వస్తోన్న వ్యత్యాసాలను తొలగించాలని, ప్రమోషన్ అవకాశాలు పెరుగునట్లుగా యెగువ పోస్టుల సంఖ్యను పెంచాలనికోరారు. సూపర్వైజరీ సిబ్బందికి ఓవర్‌టైం గురించి ప్రస్తావించారు.

విశాఖపట్నం హార్బర్, పోర్టుకార్మిక సంఘం తరఫున అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు యం. వి. భద్రం; యం. భద్రమూర్తి శర్మగారలు మాట్లాడుతూ పోర్టులోఒడ్డున ఎనుమతి - దిగుమతి పనులుచేసే వారికి వెంటనే ఉద్యోగోన్నతి కల్పించే స్కీము; పీసురేటు స్కీము రూపొందించి అమలు పర్చాలనికోరారు.

హిందూస్థాన్ షిప్‌యార్డు లేబరు యూనియన్ ప్రతినిధులు శ్రీయుతులు కె.యస్. శాస్త్రి (అధ్యక్షులు), శ్రీ యం. వి. భద్రం (ఉపాధ్యక్షులు), శ్రీ తోటకూర అప్పారావు (కార్యదర్శి) తదితరులు షిప్‌యార్డులో ప్రస్తుతం జీవన వ్యయ మూచిక 14వ స్లాబ్‌లో నున్నట్లుగా సరిగణించి కరువుభత్యాన్ని పెంచమని కోరారు.

శ్రీ కె. కాళిదాసు (అధ్యక్షులు), శ్రీ జగన్నాథరావు (కార్యదర్శి) గారలతో కూడిన హిందూస్థాన్ షిప్‌యార్డు స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధి వర్గంవారు కూడా కరువు భత్యాన్ని పెంచమని కోరుతూ వినతిపత్రం సమర్పించారని తెలుస్తోంది.

ఆలిండియా రైల్వే మెయిల్ సర్వీస్ (తంతి తపాలాశాఖ) క్లాస్ III ఉద్యోగుల సంఘం, విశాఖపట్నం బ్రాంచి అధ్యక్షులు శ్రీ నిష్ఠల సోమయాజులు ఎం. ఎల్. సి; కార్యదర్శి శ్రీ బి. నరసింగరావుగారలు కలసి ఒక వినతిపత్రాన్ని సమర్పిస్తూ ప్రస్తుతం విజయవాడ కేంద్రస్థానంగా ఆర్. యం. యస్. "వై" డివిజన్‌ను రెండుగా విభజించాలన్న ప్రతిపాదనను తంతి తపాలాశాఖ వారు ఉపసంహరించుకొన్నందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ, విశాఖపట్నం కేంద్రస్థానంగా గల కొత్త ఆర్. యం. యస్. డివిజన్ నాలుగానిని వెంటనే నెలకొల్పాలని, ఉద్యోగుల ప్రమోషన్ అవకాశాలను తద్వారా విస్తరింప చేయాలని కోరారు. (వి. వి.)

అఖిలభారత సర్వోదయ సమ్మేళనం

హైదరాబాద్, సెప్టెంబరు 16

అఖిలభారత 14 వ సర్వోదయ సమ్మేళనం నవంబరు 23, 24, 25 తేదీలలో గుజరాత్ ప్రదేశ్‌లోని వేజీచీ (సూరత్ జిల్లా)లో జరుగుతుంది.

సమ్మేళనములో పాల్గొనే ప్రతినిధులకు రైల్వే కన్సెషన్ వర్తించదు. ఈ కన్సెషన్ ఫారములు స్వసేవా సంఘ ప్రధాన కార్యాలయం, వారణాసినుండి మాత్రమే జారీ చేయబడును. సమ్మేళనములో పాల్గొనేవారు ప్రతినిధి రుసుం రు 8/- పంపితే రైల్వే కన్సెషన్ ఫారం, ప్రతినిధి పత్రం పంపేయేర్పాటు చేస్తారు.

వివరాలకు కార్యదర్శి, అఖిలభారత సర్వసేవా సంఘం, రాజ్‌ఘాట్, వారణాసి, ఉత్తరప్రదేశ్‌కు వ్రాయవచ

చైనా, భారతీయుల మధ్య కాల్పులు

చెదురువాటుగా సాగుతూనే వున్నవని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

"భారతదేశంలో జొరబడ్డ చైనా సైనికులకు భారత సైనికులకుమధ్య నేఫా ప్రాంతంలో ఒక వంతెనవద్ద అప్పుడప్పుడు కాల్పులు జరుగుతున్నాయి"అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు;

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ వంతెనను చైనీయులు చెజాన్ వంతెన అని పిలువనారంభించారు. చైనావారు భారత గస్తీ కేంద్రంపై సెప్టెంబరు 20 న కాల్పులు జరపనారంభించినప్పటినుండి ఉభయపక్షాల మధ్య నిలిచి, నిలిచి కాల్పులు జరుగుతూనే వున్నాయి. నిన్నటివుండి ఇవి గొడ్డిగాలగ్గి చెదురువాటుగా సాగుతున్నాయి.

జెజాన్ వంతెన ధగ్‌లా మిట్టకు దక్షిణాన భారత భూభాగంలో వున్నది.

చెదురువాటుగ కాల్పులు సాగుతున్నది ఈ ఒక్క చోట నే. మళ్ళీ ఎవరూ గాయపడ్డట్టు వార్తలురాలేదు.

20 వ తేదీన రాత్రి జరిగిన కాల్పుల్లో ముగ్గురు భారతీయులు గాయపడ్డారు. తమ ఆఫీసర్లలో ఒకరు చనిపోయారని చైనావారు అంటున్నారు."

"గందరగోళం కల్పించడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలకు మరొక ఉదాహరణగా" విదేశాంగ ప్రతినిధి కింది విషయాన్ని చెప్పొస్తున్నట్లు పి. టి. ఐ. వార్తాసంస్థ తెలుపుతోంది:

"చెదురుగులే అనబడే గ్రామాన్ని చేటుంగులే అని ఇప్పుడు పిలుస్తున్నారు." (వాస్తవంలో ఇటువంటి పేరుగల గ్రామమేదీ లేదన్నది భారతప్రభుత్వ భావం.)

"మాక్ మాహన్ లేఖకు దక్షిణాన భారతీయ సైనికులు గస్తీ తిరుగడం భారతీయ సైన్యాలు దుర్బుద్ధితో తీసుకొన్న కవ్వింపు చర్యలు" అని పీపుల్స్ డెయిలీ వర్ణించింది. నిజంగా థాగ్‌లామిట్టను దాటి భారత భూభాగంలో జొరబడినది, చైనా సైనికులు."

సమ్మెవాయిదా

గిర్నికాంగార్ యూనియన్ కార్యాచరణక మిటీ నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 23

బోనస్ సమస్యపై నేటి అర్ధరాత్రి నుండి ప్రారంభం కావలసిన లాంఛన సమ్మెను గిర్నికాంగార్ యూనియన్ కార్యాచరణ కమిటీ వాయిదా జేసింది.

ఈ సమస్యపై శ్రీ చావన్‌ను మధ్యవర్తిగా నియమించడానికి మిల్లు యజమానులు రాష్ట్రీయ వస్త్రోద్యోగ సభ నిర్ణయించినప్పట్నుండి సమ్మెను వాయిదా వేయాలని కార్యాచరణ కమిటీ నిర్ణయించింది.

కమిటీ సమావేశానికి శ్రీ యస్. ఎ. డాంగే అధ్యక్షత వహించారు.

సత్వరమే కార్మికులకు న్యాయం జరగకపోతే తాము అనుకొన్నట్లు లాంఛనసమ్మె జరపవలసిందిగా కార్మికులకు పిలుపు ఇస్తామని యజమానులకు హెచ్చరిక చేస్తూ కమిటీ తీర్మానించింది.

నాగవిదర్భ సమితి నాయకులకు శిక్షలు

నాగపూర్, సెప్టెంబరు 22

నాగపూర్‌కు చెందిన నాగ విదర్భ ఆందోళన సమితి నాయకులకు ఎనిమిది మందికి నిన్నటిరోజున యిక్కడ మేజిస్ట్రేట్ మూడు నెలలపాటు కఠినశిక్ష విధించారు.

వాషింగ్‌టన్‌కు రాజాజీ ప్రతినిధివర్గం

మద్రాసునుండి 25 రాత్రికి ప్రయాణం

మద్రాసు, సెప్టెంబరు 23

గాంధి శాంతి సంస్థ అధ్యక్షులు వీరభద్ర అణ్వస్త్ర వ్యతిరేక ప్రతినిధి వర్గం ఈ నెల 25 రాత్రి ఇక్కడనుండి బొంబాయి వెళ్ళి అక్కడి నుండి వాషింగ్టన్‌కు బయల్దేరనున్నది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు రాజగోపాలాచారి, ఆర్. ఆర్. దివాకర్, బి. శివరావులు వున్నారు.

రాజాజీ మంగళవారం నాడు విమానంలో బొంబాయికి వెళ్ళారు. అక్కడాయనతో శ్రీయుతులు దివాకర్, శివరావులు కలుస్తారు. ఆదే రాత్రికి ప్రతినిధివర్గం బొంబాయినుండి బయల్దేరి 26వ తేదీఉదయానికి చేరుతారు. అక్కడ 2 వ రోజున విశ్రాంతి తీసుకొని ప్రతినిధివర్గం 27 వ తేదీన లండన్ నుండి వాషింగ్టన్ వెళ్తుంది. సెప్టెంబర్ 8 వ తేదీ 12½ గంటలకు రాజాజీ ప్రభృతులు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీని కలుసుకుంటారు.

రాజాజీ ప్రతినిధివర్గం తిరుగుప్రయాణంలో పారిస్ సందర్శిస్తారు.

రాజాజీ వెంట ఆయన ప్రత్యేక వైద్యునిగా మద్రాసు ప్రభుత్వ ఆస్పత్రిలోని ఐ. ఎన్. టి. (చెస్ట్, ముక్కు, గొంతు పరీక్షలలో) నిపుణుడైన డాక్టర్ సత్యనారాయణ కూడా వెళ్తున్నారు.

పాకిస్తాన్ రాజధానిలో విద్యార్థుల ప్రదర్శన

రావల్పిండి, సెప్టెంబర్ 23

కరాచీ విద్యార్థులపై బహిష్కరణ ఉత్తరువులు ఉపసంహరించు కోవాలని, మూడేండ్ల డిగ్రీకోర్సును మార్పు చేయాలని లేదు హక్కులను పునరుద్ఘాటిస్తూ, ఇక్కడ వివిధ కళాశాలల విద్యార్థులు నేడొక ఊరేగింపు ప్రదర్శనలో డిమాండు చేశారు.

ఊరేగింపు నగరంలోని ముఖ్యమైన వీధులగుండా సాగింది.

ఊరేగింపు అనంతరం విద్యార్థుల తరఫున ఒక ప్రతినిధివర్గం, విద్యాశాఖ మంత్రి శ్రీ ఫజ్లుల్ ఖాదిర్ చౌధురికి కలుసుకొని తమ హక్కుల విజ్ఞాపన పత్రం సమర్పించారు.

శ్రీ చౌధురి ప్రతినిధివర్గానికి జవాబు చెబుతూ, విద్యార్థుల వాస్తవమైన కోర్కెలను సంతృప్తికరంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని, త్వరలో ప్రభుత్వ నిర్ణయం ప్రకటించబడుతుందని ఆయన చెప్పారు.

పాత బకాయిలు

పెషావర్‌లో

పెషావర్‌లోని కళాశాల విద్యార్థులు క్లాసులకు వెళ్ళటం మానివేసి, డిప్యూటీ కమిషనర్‌కు తమ హక్కుల విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అటు పిమ్మట ఫీజుల్ని సమర్పించారు. అటు పిమ్మట పాత బకాయిలు చెల్లించవలసిందిగా వారిని అధికారులు వత్తిడి చేస్తున్నారు.

50 శాతం ఫీజు రేటుకు కూడా అప్పట్లో పెట్టిన ఫీజు వ్యాపారులున్నారు వీరు, డయ్యూకు తరిగివస్తున్న కుటుంబాల వారినుండి పాత బకాయిలను చెల్లించవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు.

ప్రకృతి వైద్య కళాశాల

కలకత్తా, సెప్టెంబరు 23

అఖిల భారత ప్రకృతి వైద్య సమాఖ్య ఆధ్వర్యాన వచ్చే సంవత్సరం జూలై నెలనుండి కలకత్తాలో "కేంద్ర ప్రకృతి వైద్యకళాశాల" ("నాచురోపథి") ప్రారంభం కానున్నదని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ నన్నారాయణ ఇక్కడ తెలిపారు. భారతదేశంలో ఇటువంటిది ఏర్పడ్డం ఇదే ప్రథమం.

ఈ కళాశాలలలో ఇంటర్నీడియెట్ పైన్నత వాత నాలుగు సంవత్సరాల కోర్సు వుంటుంది. ప్రకృతి వైద్యంలో డిగ్రీలు యిస్తారు.

వారంతా ఒక సభ జరిపి, ఆ సభలో ఢాకాలో విద్యార్థులపై పోలీసు కాల్పులను ఖండిస్తూ తీర్మానం చేశారు.

లాహోర్‌లోని విద్యార్థులు తమ తమ కళాశాలల్లో సమావేశమై వారి హక్కులను సమర్థిస్తూ తీర్మానాలు చేశారు.

విజయవాడ ప్రాథమిక ఉపాధ్యాయ మహాసభ

ఈ నెల 30 వ తేదీన

విజయవాడ, సెప్టెంబరు 23

ఇక్కడ నేటి సాయంకాలము శ్రీ పెద్దింటి హనుమంతరాయ గ్రంథాలయంలో విజయవాడ పట్టణ ప్రాథమికోపాధ్యాయ మహాసభ ఆహ్వాన సంఘము శ్రీ కొడాలి దామోదరయ్యగారి అధ్యక్షతన సమావేశమై మహాసభను ఈ నెల 30 వ తేదీన (గాంధినగరం హిందూ హైస్కూలు నందు) జరుపుటకు ఏకగ్రీవంగా నిశ్చయించింది.

మహాసభకు స్వాగతమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులను, పురప్రముఖ సంఘాధ్యక్షులు, మరియు సభ్యులను, పురప్రముఖులను, విద్యాధికారులను ఆహ్వానించుటకు తీర్మానించారు. ఈ క్రింది వారితో ఆహ్వాన సంఘం ఏర్పాటయినది:

ఆహ్వాన సంఘాధ్యక్షులు: శ్రీ కొడాలి దామోదరయ్య, (అడ్వకేట్), ఉపాధ్యక్షులు: శ్రీ పి. యి ఎఫ్. మోజెస్, (బి. ఎ., బి. ఇడి.), శ్రీ జి. కృష్ణమూర్తి, (హెచ్. ఎం.), కార్యదర్శి: శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు ఎస్. ఎం. కొండయ్య, శ్రీ ఎల్. చెన్నకేశవరావు, కోశాధికారి: శ్రీ వి. వి. రాఘవయ్య.

గీరుగాక మరో 25 మంది సభ్యులతో ఆహ్వానసంఘం ఏర్పడినది. పట్టణ ప్రముఖులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందర్శించి ఆహ్వాన సంఘంనందు కో ఆప్ట్ చేసుకొనుటకు కార్యవర్గ ముచకు అధికారమీయబడినది. పట్టణ ప్రాథమికోపాధ్యాయులందరు, మహాసభ యందు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ఆహ్వాన సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

కిరాతక చర్యలకు శాశ్వత సమాధి

ఘనా ప్రజలకు నుక్రుమా హెచ్చరిక

ఆక్రా, సెప్టెంబరు 23

ఘనాలో దౌర్జన్య వ్యాపారం, ఉద్దేశపూర్వకంగా బరబడుతూన్న కిరాతక చర్యలను శాశ్వతంగా తుదముట్టించేందుకుగాను అత్యవసర పరిస్థితి యేర్పడ్డట్టుగా ప్రకటించబడిందనీ, దేశ ప్రజానీకం యావత్తు ఈ కృషిలో పోలీసులకు సహకరించగా నిలవాలనీ ఘనా అధ్యక్షుడు నుక్రుమా గత రాత్రి రేడియోద్వారా ప్రకటించారు.

నుక్రుమా రేడియోద్వారా చేసిన ఈ అత్యవసర పరిస్థితి ప్రకటనానంతరం రాత్రంతా కర్ఫ్యూ ఉత్తరువులు కట్టుదిట్టంగా అమలు జరుపబడిన కారణంగా ఆక్రాలో ప్రశాంతత ఏర్పడింది.

దౌర్జన్యవాదుల సుమారుగా బాంబు పేలుళ్ళ వల్ల జరిగిన మొత్తం ప్రాణనష్టం వివరాలను నుక్రుమా మొట్టమొదటిసారిగా దేశానికి తెలియజేశారు. ఈ సంఘటనల్లో మొత్తం 15 మంది చనిపోయారనీ, 256 మంది గాయపడ్డారనీ, ఇందువలన పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉన్నదని ఆయన చెప్పారు. గత గురువారం జరిగిన బాంబు పేలుడువల్ల 6 గురు చనిపోయారని ఆయన అన్నారు.

సామ్రాజ్యవాదులు, దేశంలోవున్న ప్రతీఘాతుకశక్తులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మృతవీరుల కుటుంబాలు పొందిన నష్టం మాకనిపించగా కనబడుతుందని ఇరు కుటుంబాలకు గర్వకారణమని శ్రీనుక్రుమా చెప్పారు.

నిన్నంతా పోలీసులు ఆ కాకు వచ్చిపోయే వాహనాలను సోదా చేశారనీ, సైన్యాన్ని కూడా వినియోగించి ఈ సోదాను పట్టుదలతో జరిపించవచ్చునని ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

కేంద్ర నౌకా శాఖ మంత్రి జపాన్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

కొచ్చిన్ వద్ద రెండవ నౌకా నిర్మాణ కేంద్రం (షిప్ యార్డ్) ఏర్పాటుపై జపాన్ సహకారం లభించే అవకాశాల్ని గూర్చి పరిశీలించేందుకు గాను భారత ప్రభుత్వ నౌకా పరిశ్రమ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ రాజబహదూర్ అక్టోబర్ మొదటివారంలో జపాన్ పర్యటన జరుపనున్నారు.

శ్రీ రాజబహదూర్ సెప్టెంబర్ 29 వ మద్రాసునుండి విమానంలో బయల్దేరి అక్టోబర్ 1 టోక్యో చేరుకుంటారు.

నౌకానిర్మాణ కేంద్రం విస్తరణపై సంప్రతింపులు జరపడంతోపాటు జపాన్‌లోని రేవులను, నౌకా నిర్మాణ కేంద్రాలలో పనిని పరిశీలించేందుకు అక్కడ కొన్ని కేంద్రాలను కూడా సందర్శిస్తారు. యాత్రా కేంద్రాలను కూడా సందర్శిస్తారు.

'ఉత్తర బోర్నియో నుండి వెళ్ళిపొండి'

ఇంగ్లాండుకు 8 వేల ఫిలిప్పైన్ విద్యార్థుల హెచ్చరిక

మనిలా, సెప్టెంబరు 23

ఉత్తర బోర్నియోపై ఫిలిప్పైన్ దేశానికి గల హక్కును సమర్థిస్తూ దాదాపు 8 వేల మంది ఫిలిప్పైన్ విద్యార్థులు నేడిక్కడ ఒక ప్రదర్శనం జరిపారు.

"తమ భూభాగంనుండి వెళ్ళిపొమ్మని" యింగ్లాండుకు హెచ్చరిక చేసే నినాదాలుగల అట్టలు చేతబట్టుకొని వీరు ప్రదర్శనం జరిపారు. తమ న్యాయబద్ధమైన కోర్కెను పరిగణించడానికి గాను యూరపులంతా ఐక్యం కావాలని యువజన నాయకులు ఈ ప్రదర్శకులకు విజ్ఞప్తి చేశారు.

గృహనిర్మాణ పథకాలకు ప్రత్యేకశాఖ

కేంద్ర గృహనిర్మాణశాఖ ఉపమంత్రి సూచన

ఎర్నాకులం, సెప్టెంబరు 22

రాష్ట్ర ప్రభుత్వాలలో గృహనిర్మాణ వ్యవహారమంతా ఒకే ఒక శాఖ క్రిందికి తేవాలనీ, వివిధ రకాల గృహనిర్మాణం పథకాలను అమలు జరపడానికి గాను ఒక గృహనిర్మాణ సంఘం కూడా ఏర్పాటు కావాలని కేంద్రప్రభుత్వ వర్క్స్, గృహనిర్మాణ, సప్లయిశాఖల ఉపమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు. రాష్ట్ర మంత్రులతోను, పారిశ్రామిక యజమానులతోను తాను జరిపిన చర్చలవల్ల రాష్ట్ర గృహనిర్మాణ శాఖ పునర్నిర్మాణం జరుగుతుందని, మరోవైపు పారిశ్రామిక గృహనిర్మాణ పథకం శీఘ్రంగా అమలుజరపబడుతుందని తాను ఆశిస్తున్నట్లుగా శ్రీ జగన్నాథరావు చెప్పారు.

మరీ దిగజారుతున్న డయ్యూ ఆర్థికస్థితి

పాతపోర్చుగీస్ చట్టాలను వెంటనేరద్దుచేయాలని ప్రధాని నెహ్రూకు డయ్యూ నాయకుని లేఖ

రాజకోట, సెప్టెంబరు 23

మాజీ పోర్చుగీస్ వలసయైన డయ్యూలో భారత ప్రభుత్వం పాత పోర్చుగీస్ చట్టాలన్నింటిని రద్దుచేసి మాజీ వలస ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని రద్దయిన డయ్యూ విమోచన సంఘ కన్వీనర్ శ్రీ చిమన్ మెహతా ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖలో డిమాండుచేశారు

డయ్యూ విముక్తి పొందిన తరువాత అక్కడ పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని కూడా ఆయన తన లేఖలో వెల్లడించారు.

శ్రీ మెహతా తన లేఖలో యింకా ఈ క్రింది విషయాలు తెలిపారు:

"డయ్యూ విముక్తిపొందినతరువాత అక్కడ ప్రజాజీవనంలో చెప్పుకోదగ్గ మార్పేమీరాలేదు. వాస్తవానికి పరిస్థితులుమరింత అధ్వాన్నంగామారాయి. పాత పోర్చుగీస్ చట్టాలే నేటికీ అమలులో వుంటున్నాయి. పోర్చుగీస్ పాలన ఉన్నప్పుడు దేశం విడిచి వలసపోయినవారు తిరిగి తమ ప్రాంతాలకు వస్తుంటే, పాత బకాయిలు చెల్లించవలసిందిగా వారిని అధికారులు వత్తిడి చేస్తున్నారు.

50 శాతం ఫీజు రేటుకు కూడా అప్పట్లో పెట్టిన ఫీజు వ్యాపారులున్నారు వీరు, డయ్యూకు తరిగివస్తున్న కుటుంబాల వారినుండి పాత బకాయిలను చెల్లించవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు.

"థాలిడోమైడ్" మందుపై నిషేధం

కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

దేశంలోని "థాలిడోమైడ్"మందు దిగుమతిపై నిషేధం కలదని తెలియజేస్తూ కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఆ ప్రకటనలో ఇలా ఉన్నది: "థాలిడోమైడ్" మందులు ఢిల్లీ, బొంబాయిలలో దొరుకుతున్నాయని సెప్టెంబరు 15 తేదీ నాటి పత్రికలలో వార్త వెలువడినది. గర్భధారణ ప్రారంభదశలో స్త్రీలు "థాలిడోమైడ్" మందు వాడడం వలన అంగవైకల్యం కలిగిన శిశువులు జన్మిస్తున్నారని ఇటీవల వెల్లడయింది.

ఈ దేశంలోనికి "థాలిడోమైడ్" దిగుమతి అనుమతిలేక బడడంలేదు. దాని అసలు పేరుతో కాని, వ్యాపార నామంతో కాని ఆ మందు ఇక్కడి దొరకదు. "థాలిడోమైడ్" చేర్చబడ్డ నటువంటి ఎనిమిది రకాల మందులకూడా మార్కెట్లో దొరుకుతున్నాయని ఆ పత్రికా వార్త చెప్పుకొస్తున్నది. "థాలిడోమైడ్" చెరి నటువంటి మందులు అమ్మడానికి అనుమతి నిరాకరింపబడింది. కాని "థాలిడోమైడ్" రసాయనికి మిశ్రమంతో కొంతవరకుపోల్చదగిన మూడు మందులు వున్నాయి. అవి "గ్లూటెతిమైడ్", "టెమిగ్రైడ్" "క్లోరాలిడోన్" అని వరసగా "డోర్మిడైన్", "మెగిమైడ్", "కాగోటోన్" అనే వ్యాపారనామాలతో చెలామణీ అవుతున్నాయి.

కొత్తమందుల వాడకం వలన శిశువులలో అంగవైకల్యం కలిగే అవకాశాలున్నవని "థాలిడోమైడ్"వాడిన కేసులలో ఈమధ్య గ్రహించబడింది. పైన పేర్కొన్న మూడు మందులు అట్టి అంగవైకల్యం కలిగిస్తాయని ఇప్పటివరకు బుజువు ఏకీ లేకపోయినా, కర్ణాటక స్త్రీలు ఆ మందులను వాడకుండా ఉండడం మంచిదని" ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన సలహా ఇచ్చింది.

కనీసవేతన చట్టం

కేంద్ర సలహా సమితి సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

కనీసవేతనాల చట్టం గట్టిగాఅమలు జరిగేందుకూ, చట్టాన్ని మరికొన్ని పరిశ్రమలకు విస్తరింప చేసేందుకూ ఏ చర్యలు తీసుకోవాలన్న విషయమై ఈ నెల 28 వ తేదీన ఇక్కడ కేంద్ర సలహా సమితి సమావేశమై చర్చిస్తుంది

తోటి అధికార భాషగా ఇంగ్లీషు

పార్లమెంటులో త్వరలోనే ఒక బిల్లు

తిరుపతి, సెప్టెంబరు 23

1965 తరువాత దేశంలో ఇంగ్లీషును తోటి అధికారభాషగా గుర్తించేందుకు ఒక బిల్లును ప్రభుత్వం నవంబరు 19 న ప్రారంభం కాబోయేవర్షాకాల పార్లమెంటు సమావేశంలో ప్రవేశ పెట్టనున్నదని కేంద్రహోంమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో దక్షిణ - ఉత్తర భారత ప్రాంతాల్లో వ్యక్తిగత అభిప్రాయాల దృష్ట్యాచూస్తే "హిందీ" ఏ విధంగానూ జాతీయ సమైక్యతకు అడ్డురాకూడదని ఆయన అన్నారు.

హిందీని అధికారభాషగా రాజ్యాంగం ఆమోదించి వుందనీ, ఈలోపుగా పార్లమెంటు ఒక చట్టం చేయకపోతే 1965 జనవరి నుండి ఇంగ్లీషుకు అధికార భాషా హోదా ఆగిపోనున్నదనీ శ్రీ శాస్త్రి అన్నారు.

"హిందీని బాగా అభివృద్ధి పరచేవారూ, ప్రజలు హిందీని బాగా నేర్చుకొనేవరకు ఇంగ్లీషుభాష ఇలాగే ఉండవలసిందే.

ఇంగ్లీషు ఇంచుమించు అన్ని రాష్ట్రాలకు సమానమయిన భాష. రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలకు కేంద్రానికి మధ్య ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నవి. వచ్చే అయిదు సంవత్సరాలలో ఇంగ్లీషును వదలివేద్దామనుకోండి. అప్పుడు దేశం పరస్పర సంబంధాలు లేని ప్రాంతాలుగా చీలిపోయి దేశం విచ్ఛిన్నమవుతుంది. ఆ స్థానంలోని ప్రజలకు అస్సామీభాష మాత్రమే తెలుసు. తమిళనాడు ప్రజలకు తమిళం మాత్రమే తెలుసు. ఆంధ్రులకు తెలుగు మాత్రమే తెలుసు. వీరందరి మధ్య సంబంధాలుండవు.

హిందీభాష మాట్లాడే ప్రజలు నన్ను విమర్శిస్తారని నాకు తెలుసు. అయితే దేశంలోని వివిధ ప్రాంతాలకు ఒకదానికొకటి సన్నిహితం గావుండేలా చేయడానికై ఇటువంటి బిల్లును ప్రవేశ పెట్టడం నా విధి.

కేవలం హిందీకి సముచితస్థానం లభించరాదు. అయితే ప్రస్తుతం భాషా సమస్యను దేశ సమైక్య దృష్టితో పరిశీలించవలసి వున్నది. ఈ విషయంలో తొందరపాటు తగదు మనపై ప్రజల విశ్వాసం సడలరాదు."

హిందీ వ్యాప్తికై దక్షిణ రాష్ట్రాలు చేస్తున్న కృషిని శ్రీ శాస్త్రి అభినందించారు.

అస్సాంలో భాషాసమస్యపై ఘర్షణలు వచ్చిన తరువాత తాను ఆ రాష్ట్రానికి వెళ్ళి వచ్చిన విషయాన్ని శ్రీ శాస్త్రి పేర్కొంటూ ఇలా అన్నారు.

"అక్కడ బెంగాలీలకు అస్సాం భాషరాదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడపడానికి ఇంగ్లీషు భాష వారికి ఉపయోగపడుతుంది.

ప్రతిప్రాంతంలోను దాని విశిష్ట సంస్కృతి అభివృద్ధి చెందవలసిందే. అయితే దేశమంతటికీ సమానమైన సంస్కృతి ఒకటి వున్నదనే విషయం మరువరాదు.

ఈ సందర్భంలో ఒక రాష్ట్రంలో జాతీయ గీతానికిమారు తమ ప్రాంతీయ వైభవాన్ని కీర్తించే గీతాన్ని వాడుతున్నారు. ఇది తగనిపని. దేశానికంతటికీ ఒకే జాతీయగీతం ఉండాలి, కొన్ని సందర్భాలలో దాన్నే వాడాలి."

భారత మహిళలకు ఢిల్లీ సమావేశ విజ్ఞప్తి

అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనల్లో విరివిగా పాల్గొనాలని

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

అణ్వస్త్రాలన్నింటిని నిషేధించాలనీ, సంపూర్ణ నిరాయుధీకరణ జరగాలనీ ఢిల్లీ అణ్వస్త్ర వ్యతిరేక నిరాయుధీకరణ కమిటీ డిమాండ్‌ను బలపరుస్తూ నేడిక్కడ మహిళా సంస్థలు సమావేశమై తీర్మానించాయి.

అణ్వస్త్రాలకు వ్యతిరేకంగా అక్టోబరు 3 న ప్రారంభమయే నిరసన ప్రదర్శనల్లోను, బహిరంగసభల్లోను మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశానికి వివిధ రాజకీయాభిప్రాయాలుగల సుమారు 80 మహిళా సంఘాల నుండి సుమారు 100 మంది ప్రతినిధులు హాజరైనారు. సమావేశానికి శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ అధ్యక్షత వహించారు.

నిరాయుధీకరణ అమలు, అణ్వస్త్ర నిషేధాన్ని డిమాండుచేస్తున్న అమ్ముఫారాలపై 50 లక్షల సంతకాలు సేకరించడంలో దేశంలోని మహిళలంతా సాయపడవలసిందిగా సమావేశం పిలుపిచ్చింది. ఈ సంతకాలు విరాసత్కాతాలిక ప్రధాన కార్యదర్శి యూథాంట్‌కు పంపాలని చెప్పింది.

యుద్ధంవస్తే అందరికన్నా ఎక్కువ నష్టాలు పోలయ్యేవారు స్త్రీలు, పిల్లలు కాబట్టి దేశంలోని మహిళలంతా అణ్వస్త్ర పరీక్షలకు వ్యతిరేకంగా ఉద్యమం ముందుకు రావాలని శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

'నేటి విద్యావిధానం పూర్తిగా మారాలి'

తిరుపతిలో అ. భా. యువజన కాంగ్రెస్ మహాసభ అధ్యక్షోపన్యాసం

తిరుపతి, సెప్టెంబరు 23

"నేడు విద్యార్థులలో నిస్పృహ పేరుకున్నదంటే అందుకు వారిని నిందించి లాభంలేదు మొత్తం నేటి విద్యా విధానమే మారి పోవాల్సిన అవసరంవుంది అంతేగాని 'విద్యార్థులలో శిక్షణారాహిత్యం పెరిగిపోతున్నదని వృద్ధ రాజకీయ వేత్తలు అరవడంవల లాభంలేదు' అని నేడిక్కడ ప్రారంభమైన అఖిల భారత యువజన కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ బిజోయ్ మోహన్ అన్నారు.

మహాసభ ప్రారంభ సమయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కాంగ్రెస్ జండాను ఎగురవేశారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆటలపోటీలను ప్రారంభించారు. భారతదేశంలో క్రీడా ప్రమాణాల్ని గూర్చి ఆయన విచారం వెలిబుచ్చారు. జాతీయాభివృద్ధి జట్టు ఆట చాల పేలవంగావుందని శ్రీ సంజీవరెడ్డి విమర్శించారు. మన క్రీడాకారుల్లో పట్టుదల కొరవడుతోందని ఆయన అన్నారు.

సభకు వివిధ ప్రాంతాలనుండి 300 మంది ప్రతినిధులు వచ్చారు.

శ్రీ బిజోయ్ మోహన్ యువజన కాంగ్రెస్ సభ అధ్యక్షత వహిస్తూ యింకా యిలా అన్నారు:

"నేడు జాతీయ సమైక్యత ముఖ్యావసరం. ప్రాంతీయతత్వానికి, ఒంటెత్తు పోకడలకు అతీతులుగా వుండే యువజనులు మాతమే ఈ సమస్యను పరిష్కరించ గలరు. భారతదేశం గతములో తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయింది మన దేశంపై దండెత్తి వచ్చిన దురాక్రమణదారుడి సైనిక బలంవల్ల కాదు. దేశ ప్రజల ఆంతరంగిక ఘర్షణలూ, పరస్పర అనుమానాలూ ద్వేషాలే దేశ స్వాతంత్ర్యం దెబ్బతినడానికి హేతువులు. అందువల్ల దేశాన్ని బలహీనపరచే రాష్ట్రీయ ప్రాంతీయ తత్వాన్ని యువకులు ఎదుర్కోవాలి. జాతీయ సమైక్యతా సాధనకు జరిగే కృషిలో భాగంగానే ప్రాథమికదశ దాటిన తరువాత సానిక భాషలలోనే దేశమంతటా అన్ని పాఠశాలల్లోనూ ఒకే రకమైన పాఠ్యపుస్తకాలనువిద్యార్థి కాలం ఎందుకు ప్రవేశపెట్టకూడదో బోధపడ్డంలేదు.

విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనకూడదట!

"యువజనోద్యమంలో అగ్రగామి కావలసిన విద్యార్థులు దైనందిన రాజకీయాలకు దూరంగా వుండాలి. అయితే ప్రధాన రాజకీయ భావాలతో సంబంధంలేకుండా వుండరాదు తొలి దినాలలో సిద్ధాంత శిక్షణ పొందిన అవకాశం విద్యార్థులకు లేకపోతే అది చాల విషాదకర విషయం కాగలదు.

"విద్యార్థుల్లో శిక్షణారాహిత్యం హెచ్చుతుందనే వృద్ధ రాజకీయ వేత్తల వైఖరిని నేను అనుసరించజాలను. కొంత మంది విద్యార్థులలో నిస్పృహ వాతావరణం ఏర్పడిందంటే అందుకు విద్యార్థులను నిందించి లాభంలేదు. అసలు మొత్తం నేటి విద్యావిధానమే పూర్తిగా మారిపోవాలి. మన విద్యా పద్ధతికి వృత్తి విద్య ఆధారంగావాలి. పునాది గట్టిలేని పై అంతస్తు కట్టుకున్నాం మనం.

రక్షణశాఖ పౌరవిభాగం గుమాస్తాల కోర్కెలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

రక్షణశాఖ పౌర విభాగంలో క్రింది తరగతి గుమాస్తాలు దాదాపు 8 వేల మంది గత పది, పన్నెండేండ్లుగా ప్రమోషన్లుగాని, ఇంక్రిమెంటులుగాని పొందక ఎక్కడి వారక్కడే నిల్చిపోయారని ఇది చాలా తీవ్రమైన పరిస్థితి యని నేడిక్కడ సమావేశమైన అఖిల భారత రక్షణశాఖ, పౌర విభాగపు గుమాస్తాల సంఘం తీర్మానించింది.

నేడిక్కడ పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. యస్. మేల్కోటే అధ్యక్షతన జరిగిన ఈ సంఘ వార్షికోత్సవంలో ఒక తీర్మానం చేస్తూ, కేంద్రప్రభుత్వం ఈ ఉద్యోగులను కొత్తగా విస్తృత మౌతున్న శాఖలలోగాని, లేక ఇరవై కార్యాలయాలలోగాని నియమించాలనీ, లేదా 15 లేక 20 సంవత్సరాల సర్వీసు పూర్తికాగానే ఉద్యోగాలనుంచి విచ్చికంగా విరమించే ఈ ఉద్యోగులకు పెన్షన్ ఇచే ఏర్పాట్లు చేయటంగాని జరగాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ ఉద్యోగులకు నివాస గృహాల వసతి కూడా కల్పించాలని మరో తీర్మానంలో కోరారు.

సైనికుల మాదిరిగానే పట్టుదల, క్రమశిక్షణ చూపి తమ కర్తవ్యాలను నిర్వహించాలని ఆయన ఉద్యోగులకు హితవు చెప్పారు.

ప్రజలకు సార్వభౌమాధికారం ఉండే రీతిగా అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ రాజ్యాంగాన్ని సవరించాలని సుహ్రావర్దీ కోరారు.

యమునానది వరదలు

40 గ్రామాలు జలమయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

యమునానది ఇక్కడ వంతెనవద్ద ఈ సాయంత్రం ప్రమాదసూచిని దాటి 672 అ.లకు చేరుకొన్నది. నదికి రెండువైపులా 15 వేల ఎకరాలలో విస్తరించివున్న 40 గ్రామాలు జలమయమైనాయి.

ఈ సాయంత్రం నది నీటి మట్టం 672 2 అ. ఉన్నది.

మంగళవారం ఉదయానికల



విజయవాడలో శ్రీ బెల్లంకొండ రాఘవరావుగారికి పండిత సన్మానం జరిగినప్పటి దృశ్యం: మనమగా శ్రీ వేదాంతం ఆనందాచార్యులు, శ్రీ బెల్లంకొండ రాఘవరావు, శ్రీ లక్ష్మీపతిరావు (ఎగ్జిక్యూటివ్ యింజినీర్), శ్రీ జంధ్యాల కృష్ణమూర్తి (హెడ్ మాష్టర్) గారు.

శ్రీ బెల్లంకొండ రాఘవరావుగారికి పండిత సన్మానం

విజయవాడ, సెప్టెంబరు 19

విజయవాడలో జిల్లాపరిషత్ హైస్కూలు ఓపెన్ యిర్ థియేటరులో సుప్రసిద్ధపండితులు, సాహిత్య విమర్శకులు శ్రీ బెల్లంకొండ రాఘవరావుగారికి శుభమైన సన్మానం జరిగింది. అలంకరించబడిన వేదికపై జరిగిన సభకు ఎగ్జిక్యూటివ్ యింజినీరు శ్రీ వి. లక్ష్మీపతిరావుగారు అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం శ్రీ గంగినేని వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ శ్రీ రాఘవరావుగారి త్యాగనిరతిని, జాతీయోద్యమంలో వారికి గల ప్రముఖపాత్రను విశదీకరించారు. వారు విశాల హృదయులనీ, సంస్కారవంతులనీ, అపారమైన సాహిత్య పరిజ్ఞానం గలవారనీ, చక్కని విమర్శకులనీ ఉద్ఘాటించారు. తరువాత శ్రీ భాస్కరుని జగన్నాథరావు, శ్రీ జంధ్యాల కృష్ణమూర్తిగార్లు మాట్లాడారు.

శ్రీ బెల్లంకొండ రాఘవరావుగారు "మనుచరిత్ర" కావ్యంలోని కావ్యత్వాన్ని గురించి ఉపన్యసించారు. పెద్దన కవీంద్రుని కావ్య నిర్మాణ కౌశల్యాన్ని వివరిస్తూ అది అతుకులతనులగా ఉండే కథల సంపుటి కాదని పవిత్రత, భావశబలత, సూక్ష్మమైన వ్యంగ్యములో, వాక్యరచనలతలతో పరిపుష్టమైన ఉత్తమ కావ్యఖండమని వివరించారు. సామాన్య పాఠకులు అనుకునేట్లు మనుచరిత్ర శృంగారరస ప్రధానమైన కావ్యం కాదనీ శాంతిరస ప్రధానమైనదనీ సిద్ధాంతీకరించారు. తరువాత ఆధునిక వాఙ్మయమైన ఎంకిపాటలనుగూర్చి తెలుపుతూ ఒక్కొక్క పాటలో నండూరి వారు ఎలా భావానికి, భాషకు ఏకీభావాన్ని మహోత్కృష్టంగా నిక్షిప్తం చేశారో చూపారు. ఆధునిక వాఙ్మయ ప్రస్థలంధరలోను ఉత్తమముగా గుర్తింపుడేనే లేనకు పక్షపాతము వుందన్నారు.

అనంతరం అధ్యక్షులు శ్రీ లక్ష్మీపతిరావు గారి ద్వారా సంప్రదాయ సిద్ధంగా వారికి రు. 250లు నిధి సమర్పించబడింది. శ్రీ పి. వి. శివయ్యగారు నూతన వస్త్రములు సమర్పించి, పండితశాలువను కప్పారు.

శ్రీ వి. ఆనందాచార్యులుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

నాగార్జునసాగర్‌లో సోషలిస్టు పాఠశాల

నాగార్జునసాగర్, సెప్టెంబరు 23

నాగార్జునసాగర్‌లో సోషలిస్టు పాఠశాలకు శుక్రవారంనాడు సోషలిస్టు నాయకుడు డాక్టరు రామమనోహర్‌లోహియా ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

పడకుండా విదేశాలకు చేరుకుంటున్నవి. అందుచేతనే దేశ శ్రేయస్సు దృష్ట్యా విదేశీ కంపెనీలను కంటనే జాతీయం చేయాలి. లేదా కనీసం భారతీయులైనా చేయాలి.

పండిట్ నెహ్రూ తమ "ప్రపంచ దర్శనం"లో డాక్టరు సామ్రాజ్యవాదాన్ని గురించి సునిశితంగా నుడివారు. దానిని ఆయన మరచిపోయారేమో!

సామ్రాజ్యవాద దేశాల దగా

ప్రపంచంలో రెండు విభిన్న దేశాల మధ్య జగడుతున్న ఆర్థిక పోరాటంలో మనకు కావలసిన అనేక సౌకర్యాలు కలగజేసుకొనవచ్చును. భారతదేశానికి సామ్రాజ్యవాద దేశాలు మూలంగా ఇన్నాళ్ళూ జరిగినదంతా పట్టి దగా, దోపిడీమాత్రమే. ఎన్ని ఏండ్లు చరులు జరిగినా పాశ్చాత్య దేశాలనుండి ఉక్కు ఫ్యాక్టరీ రాలేదు. కాని రష్యా దేశం వెంటనే మనకు కావలసిన సాయాన్ని భిలాయ్‌లో అందజేసింది. తరువాత మాత్రమే, దుర్గాపూర్, రూర్కెలా వచ్చినవి. అయినా భిలాయ్‌లోని ఉత్పత్తిని దుర్గాపూర్, రూర్కెలాలోని ఉత్పత్తిని పరిస్థితులను పోలిస్తే, సోషలిస్టు దేశసహాయం లోని విశిష్టత, పుల్కృష్టత తెలుస్తుంది. అదేవిధంగా ఉక్కు, బొగ్గు, నూనె, భారీ యంత్రనిర్మాణ కర్మాగారాలు ఔషధరంగాలలో ప్రధానంగా సోషలిస్టు దేశాలనుండే సహాయం అందుతున్నది. నూనె కర్మాగారాలలో పనిచేసేందుకు మన భారతీయులు లెండేళ్లం కాలంలోనే రష్యాలో నిష్ణాతులుగా తయారై వస్తున్నారు. కాని 50 సంవత్సరాలుగా సామ్రాజ్య దేశాలు మన దేశంలో నూనె కంపెనీలను తమ గుప్పెట్లో పెట్టుకొని ఒక్క భారతీయునికయినా ఆ విషయాలను తెలుపలేదు. అదేవిధంగా భిలాయ్‌లో భారతీయ ఇంజనీర్లు స్వయంగా కర్మాగారాన్ని నడపగల స్థితిలో నేడు ఉంటే, దుర్గాపూర్, రూర్కెలాలో పరిస్థితులు తలక్రిందులుగా ఉన్నవి. ఇదే విషయాన్ని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. యస్. సింగ్ తమ నివేదికలో తెలియజేశారు.

ఇదంతా ఒకే విషయాన్ని మనకు తెలియజేస్తుంది. ఏ సామ్రాజ్యవాది దేశమూ వెనుకబడిన దేశాల అభివృద్ధికి తోడ్పడదు. పైగా ఆర్థిక సహాయం అనే ముసుగులో ఆ వెనుకబడిన దేశాల పురోగతిని అరికట్టడానికి కుట్రలు జరుపుతున్నది.

అందుకే, మన దేశాభివృద్ధికి తగు విద్యా విధానం మనకు ఉండాలి. రష్యాలో పర్యటించి, అచటి విద్యా విధానాన్ని పరిశీలించి వచ్చిన భారతీయ బృందం అనేక సిఫారసులను చేసింది. గాని, ప్రయోగశాలల పాఠ్యాంశాలను గుర్తించ లేకపోయింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, జియాలజీ, బయాలజీ అన్న "థియరీ"గనే ఎంత కాలం చేస్తుకోగలం? దానిని ఏవిధంగా ఉపయోగించి గలం? విజ్ఞానశాస్త్ర విషయాలకు ప్రయోగశాలలు అత్యంత ముఖ్యమైనవి.

కాని, నెహ్రూ గారి కృషివలన ఒక్క పేలుమాత్రం జరిగింది. కనీసం కొన్ని అయినా జాతీయ శాస్త్రీయ ప్రయోగశాలలను స్థాపించుకున్నాము. వాటిని ఈనాడు పూర్తిగా వినియోగించుకొనలేక పోయినా ముముందు ఉపయోగంలోనికి తెచ్చుకోవచ్చు.

తరువాత వచ్చిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ 1952 లో వామపక్షాల బలాధిక్యతచేతనే కాంగ్రెసు ఆవడిలో సోషలిజాన్ని ప్రకటించిందన్నారు. 1957 నుండి నేటి వరకు వామపక్షాలలో అనైక్యత, బలహీనత, దక్షిణపక్షాల సంఘటనమూలంగా కాంగ్రెసులో వచ్చిన మార్పులను వివరించారు. అందుచేత దక్షిణ పక్షాల బలాధిక్యతను, ప్రమాదాన్ని వారించటానికి, కాంగ్రెసులో కొన్ని మంచి పనులు అయినా చేయించటానికి, కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టులు కాంగ్రెసును బలపర్చారని చెప్పారు.

జాతీయ సమైక్యతపై తమ అభిప్రాయాలు తెలుపుతూ మాతృభాషలో విద్యాబోధ చేసినప్పుడు రఘువీర 'హిందీ' కాకుండా, 'హిందూస్థానీ' రాష్ట్రభాష అయినపుడు సమైక్యతకు అవకాశాలు హెచ్చు అన్నారు. అంతే కాకుండా, ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలు అన్ని వర్గాలకు లభించి, ప్రాంతాల అభివృద్ధిలో అసమానతలు తొలగించితే జాతీసమైక్యత సాధ్యమన్నారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ 1956 లో ఆంధ్రలో ఎన్నికల పోరాటం ప్రధానంగా రాజకీయ నిర్మాణాలపైన జరిగింపిస్తే, కాని 1962 లో కులాలు కొంతవరకు పని చేసినమాట వాస్తవమని చెప్పారు.

భారత-చైనా సరిహద్దుతగాదా

భారత చైనా సరిహద్దు తగాదా గూర్చి జవాబిస్తూ ఇలా అన్నారు:

ప్రపంచంలో ఏ సరిహద్దు సమస్యా యుద్ధంద్వారా పరిష్కారం కాలేదు. 40 కోట్ల ప్రజలు ఒకవైపు, 60 కోట్ల ప్రజలు ఒకవైపు యుద్ధానికి తలపడితే అది ఆరేండు దేశాలకు సర్వనాశనమే గాక, ఇప్పుడిప్పుడే స్వాతంత్ర్యంపొంది అభివృద్ధి చెందుతున్న ఆఫ్రికా, ఆసియా రాజ్యాలకు కూడా మిక్కిలి నష్టం. అందుచేత సామ్రాజ్యవాద దేశాలను ఆసియా, ఆఫ్రికా ఖండాల పురోగతికి తోడ్పడగలవని ఆశిస్తున్నాను."

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధించిన అదనపు భూమిశిస్తునుగూర్చి, మాట్లాడుతూ దీనిని 'సత్యాగ్రహం' ద్వారా సైనాసకే ప్రతిఘటించి, ప్రభుత్వం ప్రజాస్వామికే చర్యలను విరమించుకొనేటట్లు చేయాలన్నారు.

లక్నో, ఫతేపూర్ కాంగ్రెసులలో శ్రీ నెహ్రూ ఇచ్చిన అధ్యక్షోపన్యాసాలు తాము కమ్యూనిస్టుపార్టీలో చేరటానికి ప్రధాన కారణమన్నారు. పైగా ఆ దశలో జరిగిన భారతసంఘర్షణ కూడా తమను కమ్యూనిస్టుగా మార్చిందన్నారు.

చివర్లో ఉపన్యాసకులు ఫలితాలు వివరించారు.

ఏడెక్కి వ్యక్తిపైనో భారతదేశ ప్రతిష్ఠ ఆధారపడిందేలేదనీ, అందరూ భారతదేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా, పారిశ్రామికంగా పటిష్ఠం చేయగలిగితేనే భారతదేశానికి ప్రపంచంలో ప్రధానస్థానం అందగలదని చెప్పారు.

శ్రీ ఎం. ఏ. ఫార్ గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

జాతీయ బహుమానం పొందిన విద్యావేత్త

శ్రీ ఎస్. ఎల్. నరసింహారావు

కాకినాడ, సెప్టెంబరు 18

శ్రీ యస్. యల్. నరసింహారావు (బి. ఏ. యల్. టి. అసిస్టెంటు, పి. ఆర్. జి. వి. హయ్యర్ సెకండరీ స్కూలు, కాకినాడ) గారికి ఈ సంవత్సరం భారత ప్రభుత్వ జాతీయ బహుమానం లభించింది.

శ్రీ సామ్రాజ్యం లక్ష్మీ నరసింహారావుగారి జననం 1911. వృక్ష, జంతుశాస్త్రాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం పట్టభద్రుడు (1931); భోధన శాస్త్రంలో మదరాసు విశ్వవిద్యాలయం పట్టభద్రుడు (1935); కాకినాడ, పిఠాపురం ప్రభుత్వపాఠశాలలలో 1935 నుంచీ ఉపాధ్యాయుడు.

తన పాఠశాలలో, తూర్పు గోదావరిజిల్లా ఘటుపుత్ర ప్రదర్శనలో అభిలభారత ఆయుర్వేద మహాసభలో దేశీయ వైద్యసభలలో వస్తుప్రదర్శనలు నావించారు. 1939లో గుంటూరులోను 1940 లో తెనాలిలో జరిగిన విద్యా విషయక ప్రదర్శనలలోను వైద్య ఎడ్జిబిషన్లు నడిపించారు.

శాస్త్ర విషయాలు సామాన్యుల కవగాహనమయేలాగ ఉపన్యాసాలివ్వడం, పుస్తకాలు వ్రాయడం ఈయన పని, అభినివేశమూను. ఇతర అభిమాన విషయాలు ఫోటోగ్రఫీ ఆయుర్వేదం, ఓషధీ సేకరణం.

ఈయన వ్రాసిన 'మన దేహము' శరీర శాస్త్రము. 'తరతరాల చరిత్ర నాటి లక్షణాలేనా?' (1955), 'ఆంధ్ర దేశపు ఖనిజసంపద' (1957) అనే రెండు పుస్తకాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉత్తమ గ్రంథములుగా నిర్ణయింపబడి బహుమానింపబడినవి. బహుళ విద్యాప్రచారంకోసం కేంద్ర విద్యాశాఖవారు వ్రాయించుచున్న గ్రంథాలలో ఈయన వ్రాసిన, 'అజ్ఞానం - విజ్ఞానం' (1955) 'విజ్ఞాన మందిరం'(1956), 'డాక్టరువచ్చేలోగా ఏం చెయ్యాలి? (1957) అనే గ్రంథాలు తెలుగులో అత్యుత్తమ గ్రంథాలుగా నిర్ణయింపబడ్డాయి. తరువాత మనదేశ భాషలన్నిటికి కలిపి జరిగిన పోటీలలో "విజ్ఞాన మందిరం" "డాక్టరు వచ్చేలోగా ఏం చెయ్యాలి? అనే రెండు పుస్తకాలు తిరిగి అధిక బహుమాన యోగ్యములుగా ఎంపబడినవి. ఈ రెండూ 14 భారతీయ భాషలలోనికి తర్జుమా చేయబడుచున్నవి.

1957 లో "నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్" వారీయనకు "కవికోకిల" వైజ్ఞానిక బహుమతి నిచ్చారు.

వీరు రచించిన 'జంతు ప్రదర్శనం' దక్షిణభాషా పుస్తక ప్రచురణ సంస్థచే బాల సాహిత్యములో ఉత్తమ పుస్తకంగా బహుమతిని పొందింది. (1959)

వీరు పిల్లలకు రచించిన 'జంతు పురాణం' అనుశాస్త్ర విజ్ఞాన పుస్తకమునకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖచే బహుమతి నొసంగబడినది. (1960)

వీరు 1961 నుండీ తూర్పుగోదావరి జిల్లా శాస్త్రోపాధ్యాయ సంఘమునకు అధ్యక్షులుగా నున్నారు.

పుదుచ్చేరి మొదలుగాగల ప్రాంతాలకు కూడా కేంద్ర కార్మిక శాసనాలు వర్తింపజేయాలని ఐ. యన్. టి. యు. సి. కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

తూ. పాకిస్తాన్‌లో తిరిగి విద్యార్థులపై కాల్పులు

చిటగాంగ్, సెప్టెంబరు 23

ఢాకాలో విద్యార్థులపై జరిపిన కాల్పులకు నిరసనగా నిన్న మీర్ సరాయిలో జరిగిన విద్యార్థి ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పుల్లో యిద్దరు వ్యక్తులు గాయపడ్డారు. వారు విద్యార్థులని తెలుస్తున్నది.

ప్రదర్శన జరుపుతున్న విద్యార్థులు ఒక ఫైనాన్సులు వద్దకు వెళ్ళి అక్కడి విద్యార్థులను ప్రదర్శనలలో పాల్గొనమని బలవంతం చేశారని, పోలీసులు జోక్యం చేసుకొనగా వారిపైబడికొట్టారని, పోలీసులు ఆత్మరక్షణార్థం కాల్పులు జరిపారని అధికారుల కథనం.

పైమెన్ సింగ్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంతో సహా అన్ని విద్యాలయాల విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. విద్యాకమీషన్ రిపోర్టును రద్దు చేయాలనీ, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ్‌గంజ్, కిషోర్‌గంజ్, బోగ్రాలలో కూడా విద్యార్థులు సమ్మెలు, ప్రదర్శనలు జరిపారు.

మోటారు స్టార్టర్లు మరియు ఆయిల్ సర్క్యూట్ బ్రేకర్లు

స్క్విరల్ కేజి మరియు స్లిప్‌రింగ్ మోటార్లకు సరిపడు అన్ని సైజులు ఎమ్.ఇ.ఐ. ఎలక్ట్రిక్ మోటారు స్టార్టర్లు మరియు ఆయిల్ సర్క్యూట్ బ్రేకర్లు పూర్తి స్టాంజిలో ఆకర్షణీయమైన ధరలలో రెడీ స్టాకు నుండి లభించును. కావలసిన వస్తువుల వివరములకు పోస్టు బాక్స్ నెం. 105 C/o. విశాలాంధ్ర, విజయవాడ-4 కు వ్రాయండి.

సోవియట్ చిన్నకథలు

(మాస్కో ప్రచురణ)

ఈ సంపుటిలో సోవియట్ యూనియన్‌లోని వివిధ రిపబ్లిక్కుల భాషల నుండి అనువదింపబడిన కొన్ని ఏరికూర్చిన కథలు ఉన్నాయి. ప్రతి కథ ముందూ రచయితను గురించీ, ఆ జాతి ప్రజల్ని గురించి క్లుప్తంగా చెప్పబడింది. తెలుగుభాషలో మాస్కోలో ప్రచురణ.

293 పుటలు ధర: రు. 0-56

పోస్టల్ చార్జీ రు. 0-15

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 4

విశాలాంధ్ర సేల్స్‌డిపో, బిసెంటురోడ్, విజయవాడ - 2

పీపుల్స్ బుక్ హౌస్, నెహ్రూ రోడ్, హైదరాబాద్.

'స్వతంత్ర కక్కుంపడై' వలంటీర్లు 400 అరెస్టు

డి. ఎం. కె. ప్రదర్శన సందర్భంలో అల్లరి జరగకుండా పోలీసుల ముందు జాగ్రత్త

మద్రాసు, సెప్టెంబరు 23

ఇటీవల ఏర్పాటు చేయబడ్డ "స్వతంత్ర కక్కుంపడై" (స్వాతంత్ర్య సంరక్షణ సైన్యం) వలంటీర్లు నాలుగువందల మందిని నేటి మధ్యాహ్నం నగర పోలీసులు ముందు జాగ్రత్త కోసం అరెస్టు చేశారు.

అరెస్టు అయినవారిలో "పడై" కన్వీనరు శ్రీ పి. ఎస్. రాజగోపాలన్, 15 మంది స్త్రీలు కూడ ఉన్నారు. రిప్పన్ బిల్డింగ్స్‌వద్ద విక్టోరియా పబ్లిక్ హాలుకు ఎదురుగా ఈ అరెస్టులు జరిగాయి. ద్రవిడ మున్నేట్ర కజగంవారి నేటి మధ్యాహ్నం జరపదలచిన ప్రదర్శనను అడ్డుకోవడానికై వీరు అక్కడ చేరారు.

విక్టోరియా పబ్లిక్ హాలును ఆనుకొని ఉన్న మూర్ మార్కెట్‌కు ఎదురుగా డి. ఎం. కె. నాయకుల చిత్రపటాలను తీసుకొని పోతున్న కొన్ని ట్రక్కులకు ఆటంకం కల్పించడానికి "పడై" వలంటీర్లలో కొందరు ప్రయత్నించారు. అయితే వారిని పోలీసులు అక్కడినుండి తొలగించారు.

"ద్రవిడనాడు విముక్తి వారోత్సవాన్ని" సమాప్తం చేస్తూ ద్రవిడ మున్నేట్ర కజగంవారు నేటి మధ్యాహ్నం ప్రదర్శనను, బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ప్రదర్శనను అడ్డుకోడానికి "స్వతంత్ర కక్కుంపడై"వారు దారి పొడుగునా చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. ముందు జాగ్రత్త కోసం వీరిని పెందలకడనే పోలీసులు అరెస్టు చేశారు. అయితే వీరు రండు బోట్ల ప్రదర్శనను కొంత సేపు అడ్డుకొన్నారు. రోడ్డుకు అడ్డంగా కూర్చుని ప్రత్యేక ద్రవిడనాడు కోర్కెలను ఉపసంహరించుకోవలసిందిగా నినాదాలు ఇచ్చారు. 28 మంది వలంటీర్లను పోలీసులు అరెస్టుచేసి, అక్కడినుండి తొలగించారు.

ద్రవిడ మున్నేట్ర కజగంవారి ప్రదర్శన, బహిరంగ సభ శాంతియుతంగానే జరిగాయి. సభలో డి. ఎం. కె. నాయకులు ఉపన్యసిస్తూ, ద్రవిడనాడు (దాదాపులు జన్మహక్కు అని, ఈ హక్కును సాధించేవరకు పోర్టి విశ్రమించదని చెప్పారు.

సభకు దాదాపు నలభై వేలమంది హాజరైనారు.

కోదాడు సమితి కో-ఆప్షన్‌లు

ముగ్గురు కమ్యూనిస్టుల, ముగ్గురు కాంగ్రెసువారిగెలుపు

హుజూర్‌నగర్, సెప్టెంబరు 21

నల్లగొండ జిల్లా హుజూరు నగరు తాలూకా కోదాడు పంచాయతీ సమితికి కో-ఆప్షన్‌లు జరిగాయి. ఎన్నికయినవారు శ్రీపతులు గుండప నేని సుభద్రాజీరి (క), జూలకంటి వరలక్ష్మి (కాం), శ్రీ కర్ల జేవిడ్ (క), పగిడిపల్లి గోపయ్య (కాం), కుక్కడపు రంగయ్య (క), జాబిశెట్టి చంద్రయ్య (కాం).

నిజమైన నాణ్యతకొరకు చూస్తున్నారా?



అలాంటి నాణ్యతే బెమ్‌కో

పిండిమరలలో మేము యివ్వగలమని

ఆహ్వానిస్తున్నాము.

బెమ్‌కో రెడి స్టాకునుండి దొరకును.

16" మరియు 12" సైజు వర్టికల్,

18" హారిజాంటల్ (సెల్ఫ్-ఎలైనింగ్-పేటెంటెడ్)

మరియు 7" డొమెస్టిక్

(ఎలక్ట్రిక్ మోటారుతో)

మీ అవకాశము సమసరించిన పిండిమరలు

★

ఉచిత సాహిత్యం కొరకు వ్రాయండి:

న్యూ బెమ్‌కో ఇంజనీరింగ్ ప్రొడక్ట్సు (ప్రై) లిమిటెడ్.,

ఉదయంబాగ్ పోస్టు, బెల్గాం (దక్షిణ రైల్వే)

బెమ్‌కో మరియు ఇతరములైన మిల్లులకు గ్యారంటీగా పనిచేయుటలోను, మన్నుటలోను ఉత్తమ తయారీలైన సాటిలేని మేటి ఎమరిస్టోన్సు విడిగా ఎల్లప్పుడు సిద్ధముగా లభించును.

JAYENDRA



హాయి, ఉత్సాహం, ఆరోగ్యవంతం ... లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం మీకు వీటిని పొందుదురు. క్రిములు అంటుకుంటుంది ఎప్పుడూ తప్పించుకో లేరు. మరి మీరు లైఫ్-బాయ్ సబ్బుతో స్నానం చేయునప్పుడు అది మురికిలోగల క్రిములను కడిగివేయును. పొగు-లైఫ్‌బాయ్ వాడుటవల్ల... కుటుంబంలోఅందరు జీవితం ఆరోగ్యవంతం!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!

స్టాండర్డ్ బ్రాండ్ ఉత్పత్తి

L.29-XII Tk

12,000 మైళ్ళకుపైన PHILLIPS

ఫిలిప్స్ బైసికిల్ మీద

రాజమాణిక్యము అఖిలభారత దేశప్రయాణం చేసి

ఫిలిప్స్‌వారి పరిష్ఠతలో వైశిష్ట్యాన్ని ప్రత్యక్షంగా చూపిస్తున్నాడు

1961 ఆగస్టు 15 వ తేదీని 21 సంవత్సరముల వయస్సుగల వి. రాజమాణిక్యము మద్రాసు నుంచి అఖిలభారత దేశప్రయాణానికి ఫిలిప్స్ సైకిల్‌మీద బయలుదేరినాడు. ఆతడు అప్పుడు మనయాపంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా 12,000 మైళ్ళు ప్రయాణం చేశాడు.

దేశమంతటా మా డీలర్లు కొంతమంది పంపిన వార్తలివి:

మైసూరు—అక్టోబరు 7, 1961 "రాజమాణిక్యం మంచోషంగా ఉన్నారు. సైకిల్ మంచి స్థితిలో ఉంది."

కొయిమనగర్—డిసెంబరు 2, 1961 "సైకిల్ చెక్కుచెదరలేదు—ప్రయాసలోకూడిన ప్రయాణానికి."

కొచ్చిన్—ఫిబ్రవరి 11, 1962 "రాజమాణిక్యముగారు 8,072 మైళ్ళు ప్రయాణంచేసి ఇక్కడికి చేరారు ... సైకిల్ పరిపూర్ణస్థితికరంగా సేవ చేసింది."

అమృత్‌సర్—మార్చి 18, 1962 "ఫిలిప్స్ పనితనానికి కీర్తి తెచ్చింది—విశిష్టమైన సైకిళ్ళ తయారీకి ఇదే తార్కాణము."

కాన్పూర్—మే 15, 1962 "ఇతడు 11,306 మైళ్ళు ప్రయాణం చేశాడు. సైకిల్ మంచి స్థితిలో ఉన్నది."

పాట్నా—మే 29, 1962 "రాజమాణిక్యంగారు 11,932 మైళ్ళు ప్రయాణం చేశారు ... సైకిలు ఇంకా కొత్తగానే కనిపిస్తూంది."

రాజమాణిక్యము దిగ్విజయంగా ప్రయాణం సాగిస్తున్నారు. ఇంకా దేశంలో ఎన్నెన్నో ప్రదేశాలు చేరాలి మైళ్ళు ఫిలిప్స్ సైకిల్‌మీద ప్రయాణంచేసి చూడవలసి ఉంటుంది ఇతడు!

ఫిలిప్స్ సైకిళ్ళు నమ్మకమైనవి

ఏడు రోజుకి 10 మైళ్ళు కొక్కటి మూడున్నర సంవత్సరాలు కొట్టాలి రాజమాణిక్యం పెట్టిన మూలం పెట్టాలంటే రాజమాణిక్యమువంటి కార్యసాధకులైన వేలకొలదుల అవసరాలు కనుక్కుగా ఫిలిప్స్ సైకిళ్ళు ప్రత్యేకంగా నిర్మింపబడ్డాయి. అన్నవైపైన పెంపకు ఉక్కుతో తయారైనవి. ఎంత చెడకొట్టినా గట్టిగా ఉంటాయి.

70 ఏళ్ళ అట్టి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫిలిప్స్ సైకిల్ నేడు అతి నవీనతలతో సైకిల్స్ వారి క్రొత్త కార్ఖానాలో నిర్మింపబడుతుంది.

టి ఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా అంబత్తూరు, మద్రాసు

PHILLIPS

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కాళ్రగడ్డ రాజగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి [illegible] విశ్వాన సమితిరపురపు ఎడిటర్, పింటో అండ్ వర్లిషర్ కాళ్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆఫ్ ప్రింటర్స్, విజయవాడ-4